ప్రజాశక్తి

బుధవారం 19 ఫిబ్రవరి 2025 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల

మెడపై కత్తి

- ఆప్కాస్ రద్దుకు జివో నంబరు రెండు విడుదల
- కూటమి ప్రభుత్వ నిర్వాకంతో ఆందోళనలో 25,700 మంది సిబ్బంది
- మినిమం టైంస్కేల్ అమలు మాటలకే పరిమితం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

'డిగ్రీ, పిజి, పిహెచ్‌డిలు చేసి ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వాలు అభద్రతలోకి నెట్టేస్తున్నాయి. అరకొర వేతనాలతో పనిచేస్తున్న ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ (ఎంటిఎస్) అమలు చేస్తామన్న ఎన్నికల హామీ నీటి మూటగా మారింది. అంతో ఇంతో ప్రయోజనకరంగా ఉన్న ఆప్కాస్ రద్దుకు టిడిపి కూటమి ప్రభుత్వం తీసుకు వచ్చిన జివో రెండు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈనేపథ్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నష్టం చేకూర్చే జివో నంబర్ రెండును రద్దు చేయాలని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

నిరుద్యోగ సమస్య పరిష్కారమే ప్రధాన కర్తవ్యమని చెప్పుకుంటున్న ప్రభుత్వాలు ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేయడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. రిటైరైన ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలను కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలోనే భర్తీ చేస్తున్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో డిగ్రీలు, పిజిలు, పిహెచ్‌డిలు చేసిన నిరుద్యోగులు కుటుంబ పోషణకు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో చేరిపోతున్నారు. ఈనేపథ్యంలోనే కలెక్టరేట్లలోని విభాగాలు, విద్య, వైద్యం, రెవెన్యూ, సంక్షేమ రంగాలతోపాటు ఇతర ప్రభుత్వశాఖలకు సంబంధించి ఉమ్మడి కృష్ణా జిల్లాలో 25,700 మందికిపైగా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు జూనియర్ అసిస్టెంట్ స్థాయి కేడర్‌లో రూ.33 వేలు మినిమం స్కేల్ అందుకుంటున్నారు. ఇదే కేడర్లలో సమగ్రశిక్ష, కలెక్టరేట్లలో కంప్యూటర్ ఆపరేటర్లుగానూ ఇతర విభాగాల్లో పనిచేసే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం నెలకు రూ.17,500 నుంచి రూ.22 వేల వరకు వేతనం మాత్రమే చెల్లిస్తోంది. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఎంటిఎస్ అమలు చేస్తామని సార్వత్రిక ఎన్నికల్లో కూటమి నేతలు హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలవుతున్నా కూటమి నేతల మాటలు ఆచరణకు నోచుకోలేదు. వీరు దశాబ్దాల తరబడి ప్రభుత్వ శాఖల్లో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన తర్వాత ఎటువంటి రిటైర్‌మెంట్ బెనిఫిట్లు అందుకోలేకపోతున్నారు. ఉద్యోగ విరమణ తర్వాత రూ.10 లక్షలు బెనిఫిట్స్ అందించాలన్న డిమాండ్‌ను ప్రభుత్వాలు పెడచెవిన పెట్టాయి. మెడికల్ లీవ్‌లకు అవకాశం లేకపోవడంతో జ్వరాలు, ఇతర అనారోగ్యాలకు గురైన సందర్భాల్లో సెలవు తీసుకుంటే ఇచ్చే అరకొర వేతనాల్లో కోతపడుతోంది.



ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మెడపై జివో నెంబరు 2 కత్తి

మినిమం టైం స్కేల్ అమలుపై ఇచ్చిన హామీని అమలు చేయడానికి పూనుకోని కూటమి ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ ఉద్యగుల మెడపై జివో నంబర్ రెండు కత్తి పెట్టింది. ఈ ఉద్యోగులకు అంతో ఇంతో ఉపశమనంగా ఉన్న ఆప్కాస్‌ను రద్దు చేయడానికి ఈ జివోను ప్రభుత్వం తీసుకువచ్చింది. శాఖలవారీగా నియామకాలను ఏజెన్సీలు ఔట్‌సోర్సింగ్ ద్వారా భర్తీ చేస్తాయని జివోలో ప్రభుత్వం పేర్కొంది. గతంలో ఏజెన్సీల ద్వారా జరిగిన నియామకాల్లో అనేక అక్రమాలు జరిగాయి. చేయి తడిపిన వారికే ఏజెన్సీలు పోస్టులు ఇచ్చాయనే ఆరోపణలున్నాయి. అగ్రిమెంట్ రెన్యూవల్‌లో ఏజెన్సీల వారు భారీఎత్తున వసూళ్లకు పాల్పడ్డారు. నెలవారీ వేతనాల్లోనూ కోత పెట్టేవారు. ఇఎఐ, పిఎఫ్ చెల్లింపులు సకాలంలో చేయకపోవడం వంటి సమస్యలను ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొన్నారు. ఈనేపథ్యంలో తమకు సమస్యాత్మకమైన జివో రెండును రద్దు చేయాలని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు కోరుతున్నారు.

ఉద్యోగ భద్రత కల్పించి మినిమం టైం స్కేల్ అమలు చేయాలి

కె.జాన్‌మోడీ, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ జెఎసి చైర్మన్, కృష్ణాజిల్లా

సిహెచ్‌ఎన్ దేవేంద్ర, జెఎసి నాయకులు

కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో వివిధ ప్రభుత్వ శాఖల్లో వేలాది మంది దశాబ్దాలుగా పనిచేస్తున్నారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలి. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు నష్టం చేసే జివో నంబర్ రెండును తక్షణమే ప్రభుత్తం ఉపసంహరించుకోవాలి.



జైలు వద్ద అభిమానులకు అభివాదం చేస్తున్న జగన్మోహనరెడ్డి, చిన్నారిని ముద్దాడుతున్న మాజీ సిఎం (అంతర్‌చిత్రంలో)



బారికేడ్లను నెట్టుకుని వస్తున్న వారిని అదుపుచేసేందుకు శ్రమిస్తున్న పోలీసులు


జైలు వద్ద తోపులాట

- బారికేడ్లను నెట్టుకుని ముందుకు వచ్చిన జగన్ అభిమానులు
- అదుపు చేయడంలో పోలీసులు విఫలం

ప్రజాశక్తి - విజయవాడ : గన్నవరం మాజీ ఎంఎల్‌ఎ వల్లభనేని వంశీతో ములాఖత్ కోసం మంగళవారం ఉదయం విజయవాడ వచ్చిన వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి పర్యటనలో పోలీసుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. జగన్ రాక సందర్భంగా భారీఎత్తున తరలి వచ్చిన వైసిపి అభిమానులను అదుపు చేయడంలో పోలీసులు విఫలమయ్యారు. తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరి ఉదయం 11.30 సమయంలో జైలు ప్రాంతానికి చేరుకున్న జగన్‌ను చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు. జైలు పరిసర ప్రాంతాలకు ఎవరినీ రానీయకుండా నాలుగు వైపులా ఇనుప బారికేడ్లు ఏర్పాటు చేసి బందోబస్తు కట్టుదిట్టం చేసినా ..జనం అదుపు తప్పి బారికేడ్లను తోసుకొని మరీ జైలు వద్దకు పెద్దఎత్తున చేరుకున్నారు. నాలుగు వైపులా వేలాది మంది ఆయన కోసం ఎదురు చూశారు. జగన్ వచ్చారని తెలుసుకుని "సిఎం జగన్...సిఎం జగన్..." ఒక్కసారిగా నినాదాలు చేస్తూ బారికేడ్లు నెట్టుకొని జైలు వైపు రావడానికి తీవ్ర ప్రయత్నం చేశారు. పెట్రోల్ బంక్ వైపు బారికేడ్లను నెట్టూకుంటూ పలువురు ముందుకు వచ్చారు. దీంతో పోలీసులకూ, వైసిపి అభిమానులకూ మధ్య తోపులాటలు, వాగ్వివాదాలు చోటు చేసుకున్నాయి. ఈసమయంలో కొందరు కింద పడిపోయారు. ప్రెస్‌క్లబ్ మీదుగా జైలు వద్దకు వచ్చిన జగన్ వెంట ఆపార్టీకి చెందిన ముఖ్య నేతలు ఉన్నారు. జగన్ రాక సందర్భంగా శాంతి భద్రతల పర్యవేక్షణ, ప్రజలను అదుపు చేసేందుకు కేవలం 45 మంది పోలీసు సిబ్బందినే ఏర్పాటు చేశారు. దీంతో వైసిపి శ్రేణులను, అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమించినా ఫలితం లేకుండా పోయింది. వంశీతో ములాఖత్ పూర్తయిన తర్వాత తిరుగు ప్రయాణంలో కూడా జగన్ కారులో నుండి అభిమానులకు అభివాదం చేసుకుంటూ వెళ్లారు. డ్రోన్ కెమెరాలతో జైలు పరిసర ప్రాంతాల పరిస్థితులను పోలీసు ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నా తగినంతగా పోలీసు బలగాలను తరలించి, అదుపు చేయడంలో విఫలమయ్యారనే చర్చ సాగుతోంది. జగన్‌రాకకు ఒక రోజు ముందు నుంచే జైలు పరిసర ప్రాంతాలను పోలీసు అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు

(మిగతా 2లో)

కృష్ణా వర్సిటీ విసిగా రాంజీ



ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : కృష్ణా యూనివర్సిటీ నూతన వైస్ చాన్సలర్‌గా ప్రొఫెసర్ కె.రాంజీని నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్రా యూనివర్సిటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంఇడి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న రాంజీ కృష్ణా యూనివర్సిటీ విసిగా నియమితులయ్యారు.

అనాథాశ్రమంలో అగ్ని ప్రమాదం

ఆరుగురు విద్యార్థులకు గాయాలు

ప్రజాశక్తి - గన్నవరం : స్థానిక లిటిల్ లైట్స్ (రీచ్) అనాథాశ్రమంలో మంగళవారం తెల్లవారుజామున భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈఘటనలో ఆరుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. అప్రమత్తమైన సిబ్బంది గాయపడిన వారిని వెంటనే ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో అనాథాశ్రమంలో 140 మంది విద్యార్థులు ఉన్నారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. అగ్ని ప్రమాదం జరిగిన ఆశ్రమం పక్కన ఉన్న ప్రార్థనా మందిరంలో ఉన్న వ్యక్తులు, స్థానికులు వెంటనే వచ్చి మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. అయితే ఓ గదిలో ఆరుగురు విద్యార్థులు చిక్కుకుపోయారు. తలుపులు పగులగొట్టి సిబ్బంది వారిని బయటకు తీసుకొచ్చారు. హుటాహుటిన వారిని 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయ కార్యక్రమాలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



అగ్నిప్రమాదంలో దగ్ధమైన బెడ్లు



నగరంలో పర్యటిస్తున్న విఎంసి కమిషనర్ ధ్యాన చంద్ర

పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు

విఎంసి కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశం

ప్రజాశక్తి-విజయవాడ



బైక్‌పై నగరంలో పర్యటనకు వెళుతున్న విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

నగరంలో పారిశుధ్యం మెరుగుదలకు అధికారులు చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశించారు. మంగళవారం నగరంలోని ఆంధ్రప్రభ కాలనీ, ప్రకాష్ నగర్, ఎల్బీఎస్ నగర్, ఉడా కాలనీ, కరకట్ట రోడ్, కండ్రిక, నూజివీడు రోడ్డు, వాంబే కాలనీ, తదితర ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్డుపై ఎటువంటి వ్యర్థాలు ఉండరాదని, ఇంటింటి వ్యర్థల సేకరణ కచ్చితంగా జరగాలని, పుష్ కార్ట్ లలో కచ్చితంగా నాలుగు చెత్తబుట్టలను ఉంచాలని, తడి చెత్తను పొడి చెత్తను విడివిడిగా సేకరించాలని, నిర్మాణ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తీసివేయాలని, అధికారులను ఆదేశించారు. ప్రకాష్ నగర్, ఎల్బీఎస్ నగర్, ఉడా కాలనీ, పరిసర ప్రాంతాలన్నీ శానిటరీ ఇన్స్పెక్టర్ గోపిరాజు ద్విచక్ర వాహనంపై ఎక్కి పారిశుధ్య నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వ్యర్థాలను రోడ్డుపైన నిలువ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని. కాలువలో పూడికలను ఎప్పటికప్పుడు తీస్తూ నీటి ప్రవాహంలో ఎటువంటి ఆటకం లేకుండా చూసుకోవాలని, నీటి ప్రవాహాన్ని ఆగినప్పుడు దోమలు ఉత్పత్తి అవుతాయని, దోమలను నియంత్రించటానికి కాలువలలో పూడికలను తీయటమే కాకుండా మలేరియా సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతిరోజు ఫాగింగ్, యం ఎల్ ఆయిల్ స్ప్రే చేస్తూ, ప్రజలు దోమ కాటు వల్ల అనారోగ్యం పాలవకుండా చూసుకునేటట్టు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, బయాలజిస్ట్ సూర్యకుమార్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్లో ప్రజలు భాగస్వాములు కావాలి : ధ్యానచంద్ర

ప్రజాశక్తి - విజయవాడ : స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రజలంతా పాల్గొనాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గత కొన్నేళ్లుగా విఎంసికి స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఉత్తమమైన స్థానాలు వచ్చాయని గుర్తుచేశారు. దీనికి కారణమైన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈసారి జరిగే స్వచ్ఛ సర్వేక్షన్లో కూడా పాల్గొని విజయవాడను ఉత్తమమైన స్థానంలో నిలపాలని కోరారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు

ఇన్చార్జి సిఎంఒహెచ్ డాక్టర్ సురేష్‌బాబు

ప్రజాశక్తి-విజయవాడ : సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జి ప్రజారోగ్య విభాగం ముఖ్య అధికారి డాక్టర్ సురేష్‌బాబు అన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కార్యక్రమంలో భాగంగా వ్యర్థాలు ఎక్కువగా వచ్చే ప్రదేశాలైన రైతు బజార్, మార్కెట్, హాస్పిటల్స్, హొటల్స్ మేనేజర్లతో మంగళవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని నూతన భవనంలోని మీటింగ్ హాల్లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు మాట్లాడుతూ ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి హాని కలుగుతుందని అవి భూమిలో కలిసిపోవడానికి 200 సంవత్సరాలకు పైగా సమయం పడుతుందని. పర్యావరణహితమైన వస్తువులనే వాడాలని మార్కెట్ ప్రదేశాలలో రైతు బజార్లలో హాస్పిటల్లో ఎక్కడాను సింగిల్ యూస్ ప్లాస్టిక్ను నిషేధించాలని దానికి బదులుగా పర్యావరణహితమైన వస్తువులను వాడేందుకు ప్రజలను చైతన్య పరచాలని. ఈ నెల ఆఖరు లోగా ప్రజలందరికీ వాటి గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. మార్చ్ 1, 2025 నుండి సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై ప్రత్యేక రైడ్లు నిర్వహించి భారీ జరిమానా విధిస్తారని, అమ్మేవారి ట్రేడ్ లైసెన్స్ లు క్యాన్సిల్ చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థలో గల రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్లు, మార్కెట్ మేనేజర్లు, హాస్పిటల్ మేనేజర్లు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు, సానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



జి.కొండూరులో సిపిఎం నేతలు సిహెచ్.బాబూరావు, డి.వి.కృష్ణ, పీవీ ఆంజనేయులుకు కరెంటు బిల్లులు చూపుతున్న మహిళలు

తెగుళ్లతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

సిపిఎం నేతలు బాబూరావు, డి.వి.కృష్ణ

ప్రజాశక్తి - జి.కొండూరు, మైలవరం, ఇబ్రహీంపట్నం : మిర్చి, మామిడి, మొక్కజొన్న పంటలు తెగుళ్లబారిన పడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కష్ణ అన్నారు. బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మైలవరం నియోజకవర్గంలో మంగళవారం వారు పర్యటించారు. ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లిలో ప్రజా సంఘాల నేతలతో సమావేశమయ్యారు. మండల కేంద్రమైన జి.కొండూరులో వినియోగదారులకు వచ్చిన కరెంటు బిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం నేతలకు స్థానిక మహిళలు కరెంటు బిల్లులు చూపించి బిల్లులు కట్టలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నేతలు మైలవరంలోని సిపిఎం కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈనెల 27న జరిగే ఉమ్మడి కృష్ణా – గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల్లో ప్రలోభాలకు గురికాకుండా విద్యావంతులను, నిబద్ధత నిజాయితీ కలిగిన రాజ్యాంగ విలువలు తెలిసిన వ్యక్తులను ఎన్నికోవాలని సూచించారు. ఉద్యోగాల భర్తీని ప్రభుత్వం మరచిపోయిందని, అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం చేసిన డిఎస్‌పి ప్రకటనలకే పరమితమైందని విమర్శించారు. అంగన్వాడీలకు గ్రాట్యూటీ ప్రకటన ఎంఎల్‌సి ఎన్నికల స్టంట్ తప్ప వారిపై ప్రేమ కాదన్నారు. అంగన్వాడీలు గత ప్రభుత్వంపై పోరాడి సాధించుకున్న 11 డిమాండ్లను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పీవీ.ఆంజనేయులు, మైలవరం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జైలు వద్ద తోపులాట

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. మంగళవారం చుట్టుపక్కల ప్రాంతాల్లోని దుకాణాలను కూడా మూయించివేశారు.

చిన్నారితో సెల్ఫీ

వంశీతో ములాఖత్ పూర్తి చేసుకుని జైలు నుంచి తిరిగి తాడేపల్లి బయలుదేరుతున్న సమయంలో ఆయనను చూసేందుకు ఒక అభిమాని తన కుమార్తెతో సహా అక్కడికి వచ్చారు. అప్పటికే అక్కడ పెద్దఎత్తున కార్యకర్తలు, అభిమానులు ఉండడంతో ఆ రద్దీలో కలవలేననుకున్న చిన్నారి ఒక్కసారిగా ఏడ్చింది. దీనిని గమనించిన జగన్ తన వాహనాన్ని ఆపి ఆ చిన్నారిని దగ్గరకు తీసుకుని ముద్దాడారు, ఆమెతో సెల్ఫీ దిగారు. దీంతో ఆ చిన్నారి ఆనందానికి హద్దుల్లేకుండా పోయాయి. తిరిగి ఆ చిన్నారి జగన్‌ను ముద్దాడింది.

వంశీతో జగన్ ములాఖత్

నగరంలోని జిల్లా జైలులో ఉన్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీతో వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ములాఖత్ అయ్యారు. ఆయనతోపాటు వంశీ భార్య పంకజశ్రీ కూడా ఉన్నారు. సుమారు అర్థగంగ సేపు ములాఖత్ అయి బయటకు వచ్చిన అనంతరం జగన్ అక్కడే మీడియాతో మాట్లాడారు. తమ పార్టీ నేతలపై కక్ష గట్టిన సిఎం చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్ పోలీసులపై వత్తిడి తీసుకొచ్చి దొంగ సాక్ష్యాలు సృష్టించి దొంగ కేసులు నమోదు చేస్తూ చట్టవిరుద్ధంగా అరెస్టులు చేయిస్తున్నారని, నెలల తరబడి జైలులోనే మగ్గేలే చేస్తున్నారని మండిపడ్డారు. వంశీని అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు పేర్ని నాని, కొడాలి నాని, ఎంఎల్‌సిలు లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురామ్, వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, మాజీ ఎంఎల్‌ఎలు మల్లాది విష్ణు, మొండితోక జగన్మోహన్‌రావు, కైలే అనిల్‌కుమార్, సింహాద్రి రమేష్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, డిప్యూటీ మేయర్లు బెల్లందుర్గ, అవుతు శ్రీశైలజ, నాయకులు షేక్ ఆసిఫ్ పాల్గొన్నారు.

గన్నవరం రైతుబజార్లో సమస్యలు తిష్ట





అడ్డదిడ్డంగా దారిలో పెట్టిన ద్విచక్ర వాహనాలు

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం రైతు బజార్లో సమస్యలు తిష్ట వేశాయి. ఎటు చూసినా చెత్తాచెదారం, కూలిపోయిన కూరగాయలు కనిపిస్తున్నాయి. పరిశుభ్రత కరువైంది. పచ్చదనం సంగతి సరేసరే. దీనిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని పాలకులు చెప్పిన మాటలు నీటి మూటలు అయ్యాయని అంటున్నారు. సరైన పార్కింగ్ సదుపాయం కూడా లేదు. ద్విచక్ర వాహనాలు ఎక్కడ పడితే అక్కడ నిరుపేస్తున్నారు. కూరగాయలు కొనుగోలు చేయడానికి వెళ్ళే వారి బాధలు వర్ణాతీతంగా ఉన్నాయి. ఈ రైతు బజార్లో షాపులు రైతులతో పాటు వ్యాపారుల చేతుల్లోనే ఉన్నాయి. ఇష్టానుసారంగా రేట్లు పెట్టుకుని అమ్ముకుంటున్నారనే విమర్శ ఉంది. అధికారి ఉన్నా పట్టించుకోవడం లేదని జనాలు అంటున్నారు. ఇక్కడ పార్కింగ్ పెద్ద సమస్యగా మారింది. వందల సంఖ్యలో కూరగాయలు కొనడానికి జనాలు వచ్చి వెళుతున్నారు. రాత్రి వేళలో దారిలో కనీసం లైట్లు లేకపోవడంతో చీకటిలో ఇబ్బంది పడుతున్నారు. రైతు బజారు ఎదుట మట్టి పోయించి వాహనాలు పెట్టుకునేందుకు సదుపాయం కల్పించాలని మూడేళ్ల అడుగుతున్నా అధికారులు పట్టించు కోకపోవడం పట్ల వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధరల నియంత్రణపై ఎస్టేట్ అధికారి పట్టించుకోవడంలేదని విమర్శిస్తున్నారు. సొమ్ము చేతులు మారుతుందనే ఆరోపణలు ఉన్నాయి. ఇదెలాగుంటే ధరల దోపిడీ ఎక్కువైందని వినియోగదారులు వాపోతున్నారు. బోర్డులో రేట్లు కంటే ఎక్కువగా వసూలు చేస్తున్నారు. నిజం చెప్పాలంటే రైతుబజార్ లో సిబ్బంది ఫుల్....ధరలు నియంత్రణ నిల్ అన్న పరిస్థితి కొనసాగుతోంది. గతంలో స్థానిక తహశీల్దార్ రైతుబజార్ లో ఆకస్మిక తనిఖీలు పలు షాపులకు ఫైన్ లు విధింపు అయినా దళారీల తీరు మారడం లేదు. రైతులే లేని రైతు బజార్ లో దళారీలు దోపిడి షరా మామూలుగా మరిందని జనాలు చెప్తున్నారు. ఒకే కుటుంబం లో ఇద్దరు ముగ్గురు కి షాపులు కేటాయింపు చేశారు. రైతుబజార్ లో షాపులను అద్దెకిచ్చి సొమ్ము చేసుకుంటున్నారు. ధరల దోపిడీ విషయాన్ని ఎస్టేట్ ఆఫీసర్ దృష్టికి తీసుకువెళ్ళినా చర్యలు శూన్యం. ఇప్పటికైనా తహసిల్దార్ రంగంలోకి దిగి రైతు బజార్లో ధరల దోపిడీపై చర్యలు తీసుకోవాలని, మార్కెటింగ్ శాఖ అధికారులు సౌకర్యాలు కల్పనపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు.



సమన్వయంతో శివరాత్రికి ఏర్పాట్లు

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఈ నెల 26న మహాశివరాత్రిని పురస్కరించుకొని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో శివరాత్రి ఉత్సవాలు నిర్వహించాలని తాసిల్దార్ నాగమల్లేశ్వరరావు సూచించారు. మంగళవారం మధ్యాహ్నం తాసిల్దార్ కార్యాలయంలో మండల పరిధిలోని పాత ఎడ్ల లంక గ్రామంలో బాల కోటేశ్వర స్వామి వారి వార్షిక మహాశివరాత్రి ఉత్సవాన్ని పురస్కరించుకొని పలు శాఖల అధికారులతో ఉత్సవ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మహాశివరాత్రికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలక్కుండా దైవదర్శనం చేసుకునే విధంగా అధికారులు పనిచేయాలన్నారు. ముఖ్యంగా కృష్ణా నదిలో భక్తులు స్నాన ఆచరించేటప్పుడు భద్రతా ఏర్పాట్లు లో భాగంగా గజ ఈతగాళ్ల పర్యవేక్షణ ఉండాలని భక్తులకు దర్శనార్థం క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని అత్యవసరంగా వైద్య సేవలు నిర్వహించడానికి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని సిబ్బంది మందులు సిద్ధం చేసుకోవాలన్నారు. రెవెన్యూ పోలీస్ శాఖ ఎండోమెంట్ వారితో కలిసి పగడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం కృష్ణా నదిలో చేయవలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సమావేశంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు, సీఐ యువకుమార్ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



కలెక్టర్‌ను కలిసిన పోస్టల్ సూపరింటెండెంట్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మచిలీపట్నం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని మంగళవారం కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. గుజరాత్ సర్కిల్‌లోని వడోదర డివిజన్ ఎస్పీగా పనిచేస్తూ మచిలీపట్నం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్‌గా బదిలీపై వచ్చారు.

లయన్స్ క్లబ్‌కు అవార్డు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక లయన్స్ క్లబ్ సభ్యులు జిల్లాస్థాయి అవార్డు పొందారు. సేవా యజ్ఞంలో దృష్టిలోప నివారణకు మండలంలోని పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచిత కళ్లజోళ్లు అందించినందుకు గాను పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ శంకర్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ శాంతి చేతుల మీదుగా మంగళవారం విజయవాడ జిల్లా లైన్స్ క్లబ్‌లో అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిమ్మగడ్డ శశికళ, లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపిసి ప్రసాద్, లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పర్యావరణానికి హాని లేకుండా మాస్టర్ ప్లాన్ : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఎకో సెన్సిటివ్ జోన్ లో పర్యావరణానికి ఎటువంటి హాని కలగకుండా భవిష్యత్తులో చేపట్టబోయే పనులకు సంబంధించి జోనల్ మాస్టర్ ప్లాన్ రూపొందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులు ఆదేశించారు. ఎకో సెన్సిటివ్ జోన్‌లో మాస్టర్ ప్లాన్ రూపొందించడంపై మంగళవారం కలెక్టరేట్ ఛాంబర్‌లో అటవీ, రెవెన్యూ, పర్యావరణ, పర్యాటక, పరిశ్రమలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కష్ణ వైల్డ్ లైఫ్ సాంక్ష్యూరి పరిధిలో ఎకో సెన్సిటివ్ జోన్ ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలోని గ్రామాలలో పర్యావరణానికి ఎటువంటి ఆటంకం కలగకుండా భవిష్యత్తులో చేపట్టబోయే పనులు సంబంధించి ఆయా శాఖలు మాస్టర్ ప్లాన్ రూపొందించుకోవాలన్నారు. ఆయా శాఖలు అవసరాలకు అనుగుణంగా చేపట్టే అభివృద్ధి పనులకు ముందుగా పర్యావరణ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎకో సెన్సిటివ్ జోన్ లో చేపట్టకూడనవి, అనుమతించేవి, నియంత్రణ కలిగిన వాటిపై ఆయా శాఖలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, ఆర్డిఓ కె.స్వాతి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ ఈ శ్రీనివాస్, జిల్లా పర్యాటకశాఖ అధికారి జి రామ లక్ష్మణరావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు శిక్షణ



ప్రజాశక్తి-ఉయ్యూరు: మూడు నుంచి ఆరు సంవత్సరాల మధ్యవయస్సు పిల్లలకు మెరుగైన పునాది, అభ్యసన సాధించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం తలపెట్టిన జ్ఞానజ్యోతి కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలు విజయవంతం చేయాలని డీవైఈవో ఐ పద్మారాణి అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు 120 రోజుల సర్టిఫికెట్ కోర్సులు భాగంగా మొదటి 6 రోజుల జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమాన్ని స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం డీవైఈఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు మెరుగైన పునాది అభ్యసన ఫలితాలు సాధించే ఉద్దేశంతో విద్యాలక్ష్యాలు సాధించాలన్న ఉద్దేశంతో మొదటి దశ ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కోర్సు ఫెసిలిటేటర్ కె జ్యోత్స్నదేవి, డీఆర్పీలు పీవీ రమణ, ఎం హరిబాబు, అబ్దుల్ హబీబ్, సీఆర్పీలు రమణ, పుష్పలత పాల్గొనగా 63 మంది అంగన్వాడీ కార్యకర్తలు శిక్షణకు హాజరయ్యారు.

పాఠశాలకు ప్లేట్లు బహూకరణ

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల గ్రామంలోని మహాత్మా గాంధీ జడ్పీ హైస్కూల్లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తమ దాతత్వాన్ని చాటుకున్నారు. 1980 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ప్రస్తుతం జడ్పీ హైస్కూల్లో చదువుతున్న 400 మంది విద్యార్థులకు భోజనం ప్లేట్లు బహుకరించారు. ఆ బ్యాచ్ విద్యార్థులు గెల్లి శ్రీను, దోనేపూడి శంకర్, ఎంఈఓ -2 మోమిన్, హెచ్ఎం శ్రీరంగవల్లికి ప్లేట్లు అందజేశారు. భోజనం ప్లేట్లు అందించిన పూర్వ విద్యార్థులకు ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.



తడి, పొడిచెత్తను వేర్వేరుగా సేకరించాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): నగర పరిధిలోని ప్రతి డివిజన్‌లో తడి, పొడి చెత్తను తప్పనిసరిగా వేర్వేరుగా సేకరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో ఆయన నగరంలో పారిశుధ్యం నిర్వహణపై ప్రత్యేక అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. నగరంలో తడి పొడి చెత్త సేకరణ ఏ విధంగా జరుగుతోంది, ఎక్కడ సక్రమంగా, అదేవిధంగా ఎక్కడ నిర్లక్ష్యంగా సాగుతోందని ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగర పారిశుధ్య నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నగర సుందరీకరణకు కషి చేయాలని సూచించారు. టీ కొట్టులు, ఇతర షాపులు వద్ద చెత్త బుట్టలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా రైతు బజార్ వద్ద ఎక్కడపడితే అక్కడ చెత్తను పడేయకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.తడి పొడి చెత్త సేకరణపై నగరంలోని ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించాలన్నారు. తరచుగా చెత్త వేసే ప్రదేశాలు (గార్బేజ్ స్పాట్స్) గుర్తించి అక్కడ మరల చెత్త వేయకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో నగర పారిశుధ్య నిర్వహణ ప్రత్యేక అధికారులు జెడ్పి డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, పశుసంవర్ధక శాఖ అధికారి చిన నరసింహులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి రమేష్, మార్కెటింగ్ శాఖ ఏడి ఎల్ నిత్యానందం, నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు చలో 'మచిలీపట్నం'ను జయప్రదం చేయండి



ప్రజాశక్తి-ఉయ్యూరు: నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించిన చార్ట్ కౌన్సిలింగ్ రద్దుచేయాలని కోరుతూ ఏపీ ఎటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం తలపెట్టిన చలో మచిలీపట్నం కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని అసోసి యేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసరాజు పిలుపునిచ్చారు. కేంద్ర కార్యాలయం సర్కుల రకు వ్యతిరేకంగా జరిగిన చార్ట్ కౌన్సిలింగ్ రద్దు చేయాలని కోరుతూ ఉయ్యూరు డిపో అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలేదీక్ష 5వ రోజు మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ స్థానిక డిపో అసోసియేషన్ ఆధ్వర్యం లో జరుగుతున్న ఉద్యమానికి రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు పలుకుతుందన్నారు. ఇత ర అసోసియేషన్కు లబ్ధి చేకూర్చుతూ జరిపిన చార్ట్ కౌన్సిలింగ్ రద్దు చేసేవరకు పోరా టం ఆగదని పేర్కొన్నారు. చిన్న స్థాయి ఉద్యోగులు ఉద్యోగులు సిక్ లీవ్ ఇస్తే యక్ష ప్ర శ్నలు వేసే డిపోమేనేజర్ తాను సిక్లోవ్ ఇచ్చి సమస్య పరిష్కరించకుండా తప్పుకున్నా రని, డిపో స్థాయిలో జరిగిన తప్పును సరిదిద్దవలసిన బాధ్యత డీపీటీఓ తీసుకోవాల న్నారు. ఛలో మచిలీపట్నం కార్యక్రమంతో పాటు బుధవారం అక్కడే జోనల్ కమిటీ సమావేశం జరుగుతుందని, రెండు కార్యక్రమాలకు ఉద్యోగులు హాజరై జయప్రదం చే యాలని కోరుతున్నామన్నారు.

జిల్లా కమిటీ అధ్యక్షుడు నాగిరెడ్డి, సెక్రటరీ కేవీరావు ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని సందర్శించి ఉద్యమానికి మద్దతు పలికారు. టీపీరావు, జీఎస్‌రావు దీక్షలో పాల్గొన్నారు.

పైపులైన్ లీకేజీలకు మరమ్మతులు



పైప్‌లైన్ పనులు చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాబోయే వేసవి నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ బి సత్యబాబు కోరారు. మంగళవారం 50వ డివిజన్లో పలుచోట్ల పైప్‌లైన్ లీకేజీలై నీరు వృథాగా పోతుందని ఈ విషయమై అధికారులకు పలుమార్లు చేసిన ఫిర్యాదు మేరకు మరమ్మతుల పనులు చేపట్టారు. వాటర్ సప్లై యూజీడి విభాగంలో తగినంత సిబ్బంది లేనందువలన సకాలంలో పనులు జరగక ప్రజలు ఇబ్బందులు పడుతురని సత్యబాబు అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సిబ్బందిని పెంచి పౌర సేవలను సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత


ప్రజాశక్తి - నందిగామ : రామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గూడపాటి చైతన్యకు, జగ్గయ్యపేట మండలానికి చెందిన ఆవుల సావిత్రికి సిఎం సహాయనిధి చెక్కులను ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మంగళవారం బాధిత కుటుంబాలకు అందజేశారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకురాగా రిఫరెన్స్ లెటర్ ద్వారా ముందస్తు వైద్య ఖర్చులు నిమిత్తం వారు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా చైతన్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన రూ.4,62,983లు, సావిత్రికి రూ. 60 వేల ఎల్ఒసిని అందజేశారు.

కాలుష్యాన్ని నివారించాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ కాలుష్యంతో స్థానికులు అల్లాడుతుంటే, రోడ్లపై బూడిద ఇష్ట రాజ్యంగా వెదజల్లుతుంటే, బూడిదతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్న స్పందించని వీటిపిఎస్ ఉద్యోగులు నేడు యాజమాన్యానికి మద్దతుగా మాట్లాడటం అత్యంత దౌర్భాగ్యమని కొండపల్లి ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. విటిపిఎస్ ఉద్యోగుల ప్రకటనపై ఆయన ఘాటుగా స్పందించారు. వీటిపిఎస్ ఉద్యోగుల పిల్లలు సైతం కాలుష్య కోరల్లో ఉన్నారన్న సంగతి మర్చిపోవద్దని గుర్తు చేశారు. స్థానిక ప్రజలకి 1శాతం కూడా ఉపయోగపడని ఏకైక సంస్థ వీటిపిఎస్ అని, కనీసం సి ఎస్ ఆర్ ఫండ్స్ ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో ఉందని మండిపడ్డారు. ఈ సంఘటనపై వెంటనే విటిపిఎస్ యాజమాన్యం, స్పందించాలని లేనిపక్షంలో విటిపిఎస్ పాత గేటు వద్ద ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద అమరణ నిరాహార దీక్ష చేస్తానని హెచ్చరించారు.

డాక్టరేట్ పొందిన ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మూలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పని చేస్తూ జిల్లాలోని సెకండరీ పాఠశాలల్లో గణిత ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యాలు, విద్యార్థుల అభ్యసనంపై దాని ప్రభావం గురించి పరిశోధన చేసి, ఆ అంశంపై ఇటీవల డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందిన ఉపాధ్యాయుడు డా.కొచ్చర్ల మోహనరావు అభినందన సభ మంగళవారం పాఠశాలలో నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డేవిడ్ రాక్ ఫెల్లర్ అధ్యక్షతన జరిగిన ఈ అభినందన సభలో డా.మోహనరావును పలువురు ఉపాధ్యాయులు కొనియాడారు. ఈ సభలో ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ వృత్తి పరంగా తీరిక లేకుండా ఉంటూ కూడా పిహెచ్‌డి పూర్తి చేయడం గొప్పవిషయన్నారు. సన్మాన గ్రహీత మోహనరావు మాట్లాడుతూ సహచరుల చేత సన్మానం తనకు ఎంతో సంతోషాన్ని కలగజేసిందని, తన పరిశోధన వృత్తి పట్ల మరింత బాధ్యతను పెంచిందని అన్నారు.



ఓపెన్ స్కూల్ పరీక్షలు పటిష్టంగా నిర్వహించాలి



అధికారికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఓపెన్ స్కూల్ పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలని ఎ వన్ కోఆర్డినేటర్ సెంటర్ నిర్వాహకుల అవకతవకలను అరికట్టాలని కోరుతూ బిసి స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.హరీష్ కుమార్ మంగళవారం స్థానిక డిస్టిక్ ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ కార్యాలయంలో జిల్లా కోఆర్డినేటర్ వెంకటప్పయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ పరిధిలో రానున్న రోజుల్లో జరగనున్న ఓపెన్ స్కూల్ ఓపెన్ టెన్త్ పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలని బీసీ ఎస్ఎఫ్ కోరుతుందన్నారు. ఇప్పటికే ఓపెన్ స్కూల్స్ ఏ వన్ కోఆర్డినేటర్‌గా నిర్వహిస్తున్న పలు సంస్థలు విద్యార్థుల దగ్గర భారీ మొత్తంలో సొమ్మును కాజేస్తున్నారని మా దృష్టికి వచ్చి ఉన్నది. ఈ విషయమై జిల్లా కోఆర్డినేటర్ వెంకటప్పయ్యను కలిసి విషయాన్ని వివరించారు. అడ్మిషన్ ఫీజు రూ.2వేలు, రిజిస్ట్రేషన్ ఫీజు రూ.2వేలు, ఎగ్జామ్ ఫీజు రూ.5 వేలు, ఇన్విజిలేటర్ మేనేజ్‌మెంట్ ఫీజు రూ.1వెయ్యి ఇలా అనేక రకాలుగా దోచేస్తున్న ఓపెన్ స్కూల్ సంస్థలపై సమగ్ర విచారణ జరిపి ఆయా సంస్థల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ ఎస్ ఎఫ్ నాయకులు నవీన్,శ్రీనివాసరావు, నాని పాల్గొన్నారు.

జిఒ 8 రద్దు చేయాలని నిరసన



ఆందోళన చేస్తున్న ఆటో కార్మికులు

ప్రజాశక్తి - విజయవాడ : ఆటో కార్మికుల జీవనోపాధిని దెబ్బతీసే జి.వో ఎం.ఎస్ నెంబర్ 8ను రద్దు చేయాలని కోరుతూ ఈరోజు విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు రైల్వేస్టేషన్ పార్సిల్ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు ప్రధాన కార్యదర్శి కె.దుర్గారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా ఆటో, మోటార్ కార్మికుల జీవనోపాధి దెబ్బతిని ఆర్థికంగా కుటుంబాలను కూడా గడప లేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఇప్పటికే ఆటోలు సంఖ్య పెరగటంతో కిరాయిలు లేక ఫైనాన్స్‌లు కుటుంబ అవసరాలు తీర్చడానికే ఇబ్బంది పడుతున్నామని మరల కొత్త ఆటోలకు పర్మిషన్లు ఇస్తే వచ్చే ఆదాయం కూడా పోతుందని తెలిపారు. కొద్దిరోజుల క్రితం విజయవాడలో ఆటోల సంఖ్య పెరిగిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పిన పాలకులు అధికారులు మరలా కొత్తగా ఆటోలకు పర్మిట్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి ఇప్పటివరకు ఉన్న పర్మిట్లను పరిమితం చేసి నూతన పర్మిట్లను ఆపాలని లేనిపక్షంలో ఆటో కార్మికులంతా వీధుల్లోకి రావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటివరకు ఉన్న ఆటోలను కొనుగోలు చేయడానికి అవకాశం లేదని చెప్పే నిబంధనలను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి ఎం.హనుమంతరావు రైల్వే స్టేషన్ పార్సిల్ ఆఫీస్ గేట్ అధ్యక్ష కార్యదర్శులుపి. తిరుపతయ్య,ఎం. కొండలరావు,జి. తిరుమలరావు,బి. వెంకటేశ్వరరావు, ఎం. రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్ : కలెక్టర్



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - తిరువూరు : దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న భూసమస్యల పరిష్కారానికి తిరువూరు రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో మంగళవారం జరిగిన స్పెషల్ డ్రైవ్‌లో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. మ్యూటేషన్‌లో ప్రభుత్వ భూములుగా నమోదైన పట్టాభూములను ప్రభుత్వ భూములుగా నమోదు చేయడంతో పాటు సబ్ డివిజన్ చేసినప్పటికీ వెబ్ ల్యాండ్లో లేని రీసర్వే నెయిర్లను నమోదు చేశారు. డివిజన్లోని పలు మండలాల నుంచి 45 మంది రైతులు దీర్ఘకాలంగా కోరుతున్న క్లిష్టమైన సమస్యలతో పాటు సర్వే సమస్యలను కూడా ఈ సందర్భంగా పరిష్కరించారు. రైతులకు అవసరమైన ధ్రువపత్రాలను కూడా జారీచేశారు. కలెక్టరుతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీనరసింహం, తిరువూరు ఆర్‌డిఒ కె.మాధురి, కలెక్టరేట్ సిబ్బంది, తిరువూరు డివిజన్‌లోని, విస్సన్నపేట రెడ్డి గూడెం, గంపలగూడెం, ఏకొండూరు, తిరువూరు మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.

నాసిరకం కూరగాయలు, కమిషన్ దందాలు

ఇదీ నందిగామ రైతు బజార్‌లో పరిస్థితి

ఉన్నతాధికారుల తనిఖీలు కరువు



ప్రజాశక్తి - నందిగామ : నందిగామ రైతు బజార్ లో కమీషన్ దారులు హవా నడుస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక్కడ షాపుల కేటాయింపుల్లో భారీ అవకతవకలు జరిగాయని తెలుస్తుంది. గత ప్రభుత్వ హయాంలో విమర్శలు చేసిన నాయకులు అధికారం లోకి రాగానే అదే కమీషన్ దారులను నియమించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ రైతు బజార్ లో మొత్తం కూరగాయలను ఒకే వ్యక్తి విజయవాడ నుంచి తీసుకుని వచ్చి వ్యాపారులకు అంట కడుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. పైగా రైతుల వద్ద నుంచి కూడా లోపల షాపుల నిర్వాహకులు తీసుకునే పరిస్థితి లేదు. ఈ రైతు బజార్ మొత్తాన్ని కేవలం ఒకే వ్యక్తి నడపడం వెనుక రైతు బజార్ లోని ఔట్ సోర్సింగ్ ఉద్యోగి హస్తం ఉందని తెలుస్తోంది. ఇంకా ఇక్కడ దొండకాయ, పచ్చిమిర్చి, టమోటా, రవాణా వాహనాలు వగైరాలలో కూటమి నాయకులు కమిషన్ లో కోసం కేటాయించేందుకు న్నారు. వీరు మరోకరికి నెల వారీ కమీషన్ అమ్మిసోమ్ము చేసుకున్నరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంకా ఏకంగా ఇక్కడ ఇఓ ను డమ్మిని చేసి ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగి లీలలు మరో స్థాయిలో ఉన్నాయి. ఇంత జరుగుతున్న ఈ రైతు బజార్ పై మార్కెటింగ్ శాఖ అధికారులు చర్యలు నామ మాత్రంగానే ఉన్నాయి. ఈ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి నాగరాజు అనే వ్యక్తిని నియమించుకుని అధికార పార్టీ నాయకుల పేర్లు చెప్పి షాపు నిర్వాహకులపై ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి గతంలో కూడా అప్పటి అధికార పార్టీ నాయకులు పేర్లు చెప్పి పబ్బం గడుపుకుని, నేడు ఇప్పటి అధికార పార్టీ నాయకులు పేర్లు చెప్పి ప్రస్తుతం పబ్బం గడుపుకుని రెండు చేతులతో కమీషన్ లు దండుకుంటున్నాడు అని గుసగుసలు వినిపిస్తున్నాయి.



సిసి కెమెరా ఏర్పాటుకు విరాళం

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు మండలంలోని లింగగూడెం గ్రామానికి చెందిన పలువురు సిసి కెమెరాల ఏర్పాటుకు రూ.3లక్షలు విరాళం అందజేశారు. ఈ విరాళం పెనుగంచిప్రోలు ఎస్ఐ ఎంకె అర్జున్‌కు అందజేశారు. మాదినేని వెంకట్రావు, ఆయన స్నేహితులతో కలిసి ఈ విరాళం సేకరించి అందజేశారు. ఎస్ఐ వారికి అభినందనలు తెలిపారు.



ఎంఎల్ఎ సౌమ్యను కలిసిన పంచాయతీ ఛాంప్స్

ప్రజాశక్తి- నందిగామ : వికసిత్ పంచాయతీ ద్వారా ఎంపికైన వీరులపాడు మండలం పంచాయతీ ఛాంపియన్స్ ఎనిమిది మంది మంగళవారం నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య ను కలిశారు.



గెలాక్సీ హెల్త్ ఇన్సూరెన్స్ నూతన కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గెలాక్సీ హెల్త్ ఇన్సూరెన్స్, నూతన కార్యాలయం నగరంలో మంగళవారం నుండి ప్రారంభించినట్లు గెలాక్సీ హెల్త్ ఇన్సూరెన్స్ ఎండి అండ్ సిఇఒ జి.శ్రీనివాసన్ తెలిపారు. నగరంలో సంస్థ కార్యాలయం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 'స్థోమత, సమగ్ర కవరేజ్ అత్యుత్తమ సేవతో సహ ఆరోగ్య బీమాలో అంతరాలను తగ్గించడానికి గెలాక్సీ హెల్త్ ఇన్సూరెన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విజయవాడలో మా జోనల్ కార్యాలయం తెరవడం స్థానిక ఉపాధికి దోహదపడుతూనే ఆరోగ్య బీమాను మరింత అందుబాటులోకి తీసుకురావడంలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుందని తెలిపారు. ఈ విస్తరణ ద్వారా తమ కస్టమర్లకు మెరుగైన సేవలందించడానికి, ఆంధ్రప్రదేశ్ అంతటా ఆరోగ్య బీమా వ్యాప్తిని పెంచడానికి మేము కట్టుబడి ఉన్నావని అన్నారు. గెలాక్సీ హెల్త్ ఇన్సూరెన్స్ తమ గెలాక్సీ ప్రామిస్ పథకం ప్రారంభించినప్పటి నుండి ఇప్పటికే 10వేల ప్లస్ జీవితాలను కవర్ చేసిందన్నారు. సమగ్రమైన ఆరోగ్య బీమా పరిష్కారాలను అందించడానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.



మేళాను ప్రారంభిస్తున్న ఉపకులపతి శారదా జయలక్ష్మిదేవి

సాంకేతిక వ్యవసాయంతో అభివృద్ధి

కిసాన్ మేళాలో కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-ఘంటసాల: వ్యవసాయంలో సాంకేతికతతో కూడిన సాగును అబివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కష్ణా జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ అన్నారు. ఘంటసాలలో ఉన్న ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ పరిశోధనా స్థానం వద్ద మంగళవారం కిసాన్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతికతను సాగులోకి తీసుకురావాలన్న ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. కొత్త వంగడాలను రూపొందించి, ప్రదర్శించి రైతులకు అవగాహన కల్పించేందుకు కిసాన్ మేళా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. యాజమాన్య పద్ధతులు, సాగులో మెళుకువలు, ఎరువులు, పురుగు మందుల వినియోగం వంటి అనేక సందేహాలు నివత్తి చేసుకోవచ్చునన్నారు. తొలుత ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శన స్టాలను కలెక్టర్ పరిశీలించగా, శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు ప్రతీ స్టాల్కు సంబంధించిన వివరాలను కలెక్టర్కు వివరించారు. ప్రతీ స్టాల్ను కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. పరిశోధనా స్థానంలో సాగులో ఉన్న వివిధ రకాల



పంటలను, డ్రోన్ ద్వారా మందుల పిచికారిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. ఆర్. శారదా జయలక్ష్మిదేవి మాట్లాడుతూ ఘంటసాలలో ఉన్న వ్యవసాయ పరిశోధనా స్థానం వద్ద జరిగిన కిసాన్ మేళాతో వరి మాగాణుల్లో అపరాల సాగు - సవాళ్లు మరియు భవిష్యత్ కార్యాచరణ అంశంపై కిసాన్ మేళా కార్యక్రమం నిర్వహించామన్నారు. వ్యవసాయ రంగాన్ని లాభాల బాట పట్టించేందుకు తమ శాస్త్రవేత్తల బందం విశేషంగా కషి చేస్తున్నారని తెలిపారు. ఆయా ప్రాంతాలు, వాతావరణ పరిస్థితులు, భూములకనుగుణంగా ఎప్పటికప్పుడు నూతన వంగడాలను సష్టించి అభివద్ధిపరిచి వాటిని రైతులకు అందిస్తున్నామని తెలిపారు. నీటి యాజమాన్యం, కలుపు యాజమాన్యం, సాగు యాజమాన్య పద్ధతులను రైతులకు వివరిస్తూ వారి సందేహాలను నివత్తి చేస్తున్నామన్నారు. ఈ ప్రాంత రైతుల అభివద్ధికి వ్యవసాయ పరిశోధనా స్థానం, కషి విజ్ఞాన కేంద్రం కషి చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు అపరాల పంటల్లో వస్తున్న కలుపు సమస్య, బంగారు తీగ, చీడపీడల గురించి, యాజమాన్య పద్ధతుల గురించి సందేహాలను లిఖితపూర్వకంగా అందజేయగా, శాస్త్రవేత్త డా.మోహన్రెడ్డి తదితర శాస్త్రవేత్తలు వారి సందేహాలను నివత్తి చేశారు. వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్తల వి.సత్యప్రియ లలిత రీసెర్చ్ స్టేషన్లో పండుతున్న పంటలు, అభివద్ధి పని చేసిన పలు వంగడాలను, చేపట్టిన పనుల గురించి సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పరిశోధనా స్థానం సహ సంచాలకులు డా.ఎన్.వి.వి.ఎస్.దుర్గా ప్రసాద్, విస్తరణ సంచాలకులు డా.వి.శివనారాయణ, పరిశోధనా సంచాలకులు డా.పి.వి.సత్యనారాయణ, శాస్త్రవేత్తలు డా.ఎస్.కష్ణంరాజు, డా. సుధారాణి, కె.నాగేంద్రరావు, జ్యోతి, మోహన్రెడ్డి, సివి.చంద్రమోహన్ రెడ్డి, డి.ఆదిలక్ష్మి, ఎస్.రాజామణి, డా.ప్రతిభా శ్రీ, ఆర్.ఎస్సి మెంబర్ చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి పద్మావతి, ఏఆర్ఎస్, కెవికె శాస్త్రవేత్తలు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు పాల్గొన్నారు.



గ్రావెల్ తవ్వకాలకు అనుమతివ్వాలి

ప్రజాశక్తి-గన్నవరం: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విజిలెన్స్ విచారణ పేరుతో గ్రావెల్ తవ్వకాలు, రవాణా నిలిపివేయడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు టిప్పర్ యాజమానులు, డ్రైవర్లు వాపోయారు. ఈ మేరకు కేసరపల్లిలోని ఐటీ పార్కు పక్కన స్థలంలో గ్రావెల్, రబ్బీస్ రవాణా చేసే టిప్పర్ యాజమా నులు. డ్రైవర్లు చేపట్టిన నిరసన కార్యక్రమం మంగళవారం కొనసాగింది. ఈ సం దర్భంగా వేముల పిచ్చేశ్వరరావు మాట్లాడుతూ గన్నవరం, కేసరపల్లి పరిసరా గ్రామాలకు చెందిన సుమారు రెండు వేల టిప్పర్ లారీలు గ్రావెల్, రబ్బీస్ రవాణా చేస్తుంటాయ న్నారు. ఎలక్షన్ కోడ్ కారణంగా రెండు నెలలు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలలు గ్రావెల్ తవ్వకాలను పూర్తిగా నిలిపివేశారని చెప్పారు. దీనివల్ల సుమారు ఐదు వేల కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక రవాణా చేసే అవకాశాన్ని సదరు కాంట్రాక్టర్లు తమకు ఇవ్వడం లేదన్నారు. తమ సమస్యలను పలుమార్లు పాల కులు దష్టికి తీసుకువెళ్లినప్పటికీ పట్టించుకున్న దాఖ లాలు లేవన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెం టనే గ్రావెల్, రబ్బీస్ తవ్వకాలు, రవాణాకు అనుమతిం చాలని డిమాండ్ చేశారు. లేకపోతే మరింత అప్పులు ఊబిలో చిక్కుకుపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. శొంఠి రవి, రాజులపాటి శివాజీ, చల్లా రవి, నెరుసు గణేష్, మల్లవల్లి శివ, కుమార్ పాల్గొన్నారు.



జెండాలు తొలగింపు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

అమలు కాని ఎన్నికల నిబంధనలు అనే శీర్షిక సోమవారం ప్రజాశక్తి జిల్లా పేజీలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మంగళవారం ఐలూరులోని అధికార పార్టీ టిడిపి, జనసేన జెండాలను తొలగించారు. ఐలూరు గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నతాధికారుల ఆదేశాలతో ఈ జెండాలను తొలగించారు.

వైసిపి భూస్థాపితం ఖాయం : యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం

జగన్ రెడ్డి తీరు మార్చుకోకుంటే వైసిపి భూస్థాపితం కావడం ఖాయమని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు విమర్శించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2018లో బ్రహ్మలింగయ్య చెరువు గట్టు మట్టి 1500 ఎకరాలు అమ్మారని వంశీని మట్టికాసురుడు, బకాసురుడు, రౌడీ అని విమర్శించిన జగన్ రెడ్డి, ఇప్పుడు అదే వంశీని మహాత్ముడిలా చూస్తున్నారన్నారు. నకిలీ భూపట్టాల కేసులో అప్పటి ఎంఆర్వో పేరును జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే తొలగించలేదా? అదే ఎంఆర్వోను గన్నవరం ప్రధానమైన మండలంలో కొన్ని సంవత్సరాల పాటు కొనసాగించలేదా? అని ప్రశ్నించారు. బూతులు తిట్టే వారికి మంత్రి పదవులు ఇచ్చి జగన్ రెడ్డి ప్రోత్సహించారని విమర్శించారు. వైసిపి విధానాలు నచ్చకనే కేవలం 11 సీట్లు మాత్రమే వచ్చాయన్నారు. ఇప్పటికైనా జగన్ మంచి చెడు గుర్తించి మాట్లాడితే మంచిదని హితవు పలికారు.


ఆర్కె వారియర్స్ రక్తదానం

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మంగళవారం పట్టణానికి చెందిన జానకి అనే మహిళ శస్త్ర చికిత్స నిమిత్తం రక్తం అవసరం కావడంతో ఆర్కే వారియర్స్ని సంప్రదించగా వెంటనే స్పందించి రక్తదానం చేసి మానవత్వం చాటినట్లు బిజెపి పట్టణాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ (ఆర్కె) అన్నారు. రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అనే ఆలోచనతో పట్టణంలో అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసి ప్రాణాలు కాపాడడం జరుగుతుందన్నారు. జానకి అనే నిండు గర్భిణీ శస్త్ర చికిత్స నిమిత్తం రక్తం అవసరం అవడంతో మా సభ్యులు విశ్వేశ్వరరావు స్పందించి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడడం జరిగిందన్నారు. చాలామంది రక్తదానం ఇవ్వాలంటే లేని పోనీ అపోహలు పెట్టుకొని రక్తదానం చేయడానికి బయపడుతున్నారన్నారు. ప్రతి మూడు నెలలకు



ఒకసారి రక్తం ఇవ్వడంతో కొత్త రక్తం ఏర్పడి ఆరోగ్యంగా ఉంటారన్నారు. మనకి తల్లి జన్మనిస్తే రక్తదాత పునర్జన్మనిస్తారని, యువత ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాదె చరణ్, శివ, శ్యాం బాబాయ్ ఫ్రెండ్ సర్కిల్, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి సాయం



ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నంలోని ఈడేపల్లి ప్రాంతానికి చెందిన సయ్యద్ అఫ్రీన్ గొంతుకు సంబంధించిన వ్యాధి రావడంతో సర్జరీ చేయాలని వైద్యులు సూచించారు. చిన్నారి తండ్రి తన జీవనాధారమైన ఆటోను తాకట్టు పెట్టి ఆపరేషన్ చేయించారు. ఈ పరిస్థితిలో మైత్రి ఫౌండేషన్ సభ్యులు పొలగాని అశోక్ చేతుల మీదుగా రూ.35 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు కె.వేణుకుమార్, కార్యదర్శి డి రాధాకృష్ణ, కోశాధికారి కనకరాజు, సభ్యులు వక్కంటి రమాదేవి, అబ్దుల్ మొబిన్ తదితరులు పాల్గొన్నారు.


ఎపి హాకీ సంయుక్త కార్యదర్శిగా రామకృష్ణ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఎపి హాకీ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా మచిలీపట్నానికి చెందిన సీనియర్ నేషనల్ హాకీ క్రీడాకారుడు శ్రవణం రామకృష్ణ పరమహంస రెండో సారి నియమితులయ్యారు, దీనికి సంబంధించి హాకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బి.ఎం.చాణిక్ రాజు ఉత్తర్వులు జారీ చేశారు. శ్రవణం రామకృష్ణ కృష్ణాజిల్లాకు రెండుసార్లు ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. హాకీ ఆంధ్రప్రదేశ్ ఎగ్జిక్యూటివ్ మెంబరుగా, జాయింట్ సెక్రటరీగా పనిచేశారు. ప్రస్తుతం హాకీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులుగాలుగా ఉన్నారు. అంతేకాకుండా మచిలీపట్నంలో మూడుసార్లు రాష్ట్రస్థాయి హాకీ పోటీలు విజయవంతంగా నిర్వహించారు. అదేవిధంగా అనేకసార్లు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించి హాకీ క్రీడను జిల్లాలో ప్రాచుర్యంలోకి తీసుకువచ్చారు. అలాగే విద్యార్థుల్లో హాకీ క్రీడ పట్ల ఆసక్తి పెంచేందుకు మచిలీపట్నంలో వేసవి ఉచిత హాకీ శిక్షణ శిబిరాలను అనేకసార్లు ఏర్పాటు చేయడం కూడా జరిగిందన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన పలువురు క్రీడాకారులు రాష్ట్రస్థాయి జట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు. ఈ ఎంపిక పట్ల హాకీ ఆంధ్ర ప్రదేశ్ డైరెక్టర్ ఎం.నిరంజన్ రెడ్డి, అధ్యక్షులు బి.ఎం.చణిక్యరాజు, కార్యదర్శి జి హర్షవర్ధన్లకు రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.



మోపిదేవిలో కాంతిలాల్ దండే పర్యటన

ప్రజాశక్తి-మోపిదేవి: గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కాంతిలాల్ దండే మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు, ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చల్లపల్లి ఎస్టేట్ దేవాలయముల డిప్యూటీ కమిషనర్ ఎగ్జిక్యూటివ్ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు, ఆలయ సూపరింటెండెంట్ బొప్పన సత్యనారాయణ ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రసాదాలను అందించారు.



లక్ష్మణరావును గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి-చల్లపల్లి: కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ పిడిఎఫ్ ఎంఎల్సి అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ ప్రజా సంఘాల నేతలు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వివిధ ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపక, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, పెన్షనర్లు నిరుద్యోగులు బలపరిచిన లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యద్దనపూడి మధు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ కరీముల్లా, వివిధ ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు. **తోట్లవల్లూరు:** విజ్ఞానవంతులు ఆలోచన చేసి ప్రతిఒక్కరు లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరిగి అభ్యర్థించారు. లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ మాజీ ఎంఈఓ కె విశ్వ మోహన్, రైతు సంఘం నాయకులు కే శివ నాగేంద్రం, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు మరీదు మౌళి, కే కొండల బాబు తదితరులు ప్రచారం నిర్వహించారు.





అక్రమ లే అవుట్లపై కమిషనర్‌కు వినతి



ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణ పురపాలక సంఘం అధికారులు, మున్సిపల్ కమిషనర్, టిపిఒ, మున్సిపల్ ఛైర్మన్లకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా కౌన్సిల్ సమావేశాల్లో అక్రమ లేఔట్ల గురించి మాట్లాడిన చెవిటి వారి ముందు శంఖం ఊదినట్లుగా ఉందని ఐదో వార్డ్ కౌన్సిలర్ వి.మనోహర్ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం కమిషనర్ రామ్మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్ముడుపోయి అక్రమ లేఔట్లపైన రాతపూర్వక ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. పేరుకు మాత్రం రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ అధికారులు మంచి ప్రభుత్వం అంటూ ప్రకటనలు చేసుకుంటున్నారని విమర్శించారు. బలుసుపాడు రోడ్లో అక్రమ లేఅవుట్ల నిర్మాణం జరుగుతున్నాయని వందల ఎకరాల్లో అనుమతి లేని ప్లాట్లు వేసి ప్రజలకు అంటగట్టి లబ్ది పొందుతున్నారు. ఉదాహరణకు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న జగ్గయ్యపేట నుండి బలుసుపాడు వెళ్లే రోడ్డులో సర్వేనెంబర్ 251, 252, 253 మరి కొన్ని సర్వే నెంబర్లతో సహా పూర్తిగా ఫిర్యాదులు చేసినా కనీసం ఆ అక్రమ లేఅవుట్ల వద్దకు వెళ్లి పరిశీలించి అక్కడున్న నిర్మాణాలను ధ్వంసం చేసి కేసులు నమోదు చేసే పరిస్థితి లేదన్నారు. శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యకు మున్సిపల్ కమిషనర్ ద్వారా తాను ఫిర్యాదు చేసినా ప్రయోజనంలేదన్నారు. జగ్గయ్యపేటలో ఈ తొమ్మిది మాసాల్లో 100 ఎకరాలకు పైగా అక్రమ లే అవుట్లు వేసి జగ్గయ్యపేట పురపాలక సంఘానికి రావలసిన ఆస్తిని అక్రమార్కులు అమ్ముకొని బాగుపడుతుంటే చోద్యం చూస్తూ అవినీతికి పాల్పడుతున్న కొంతమంది దీనికి పూర్తి బాధ్యత వహించాలన్నారు. భవిష్యత్తులో వైసిపి తరపున లీగల్ చర్యలకు పూనుకుంటామని తెలిపారు.

28 లోపు లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ భవన్‌లో మంగళవారం రిటైర్డ్ ఉద్యోగుల అత్యవసర సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ధారా వినోద్ బాబు మాట్లాడుతూ రిటైర్ అయిన ఉద్యోగస్తులు, సర్వీస్ పెన్షనర్స్, ఫ్యామిలీ పెన్షనర్స్, అందరూ కూడా లైఫ్ సర్టిఫికెట్ అందజేయటానికి ఈ నెల ఫిబ్రవరి 28వ తారీకు చివరి తేదీగా గుర్తించాలన్నారు. ఎవరైనా లైఫ్ సర్టిఫికెట్లు అందజేయకపోతే వెంటనే మన రిటైర్డ్ ఉద్యోగ సంఘ భవనంలో గానీ, ఎస్‌టిఒ కార్యాలయంలో గానీ, లైవ్ సర్టిఫికెట్లు సబ్మిట్ చేయాలని కోరారు. లైఫ్ సర్టిఫికెట్ సబ్మిట్ చేయకపోతే పెన్షన్ ఆగిపోతుందని గుర్తించి తప్పక లైఫ్ సర్టిఫికెట్ ఈనెల 28వ తారీకు లోపు అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో బి.సత్యనారాయణ, జీవరత్నం, షకీర్ మొహమ్మద్, వెంకటేశ్వరరావు, దశరథ, ప్రకాశరావు,. జానయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసు బనాయింపుపై నిరసన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట, జి.కొండూరు : ములకలపెంట గ్రామంలో వడ్లపూడి సంసోన్‌పై అక్రమ కేసు బనాయించినందుకు గానూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపి అనంతరం తహశీల్దార్ మనోహర్‌కు వినతిపత్రం అందజేశారు.



ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ నాయకులు మాతంగి దావీదు మాదిగ మాట్లాడుతూ ఈ నెల 8 న జరిగిన హత్య కేసులో ఎటువంటి సంబంధం లేని వడ్లపూడి సంసోన్ మాదిగను మైలవరం పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి అక్కడ కొట్టడం, అక్రమ కేసు బనాయించి థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరారు. జగ్గయ్యపేట తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చింతిరాల గోపి మాదిగ, ముక్త్యాల గ్రామ నాయకులు యాంపోంగు ఆధం మాదిగ, తదితరులు పాల్గొన్నారు. జి.కొండూరు, మైలవరం తహశీల్దార్ కార్యాలయాల్లో తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు కోట డానియల్ మాదిగ, ఇంకొల్లు జమలయ్య పాల్గొన్నారు.

పరిటాలలో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలంలో గని ఆత్కూరు, పరిటాల గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోమండల వ్యవసాయాధికారి కె.విజయ్‌కుమార్, ఉద్యాన వన శాఖాధికారి నీలిమ పాల్గొన్నారు. రైతులకు పంట నమోదు అవశ్యకత, సబ్సిడీలో అందుబాటులో ఉన్న కిసాన్ డ్రోన్ గురించి రైతులకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య నమోదు చేయటం జరుగుతుం దన్నారు. రైతు సంఖ్య నమోదుకు 25 ఫిబ్రవరి చివరి తేదీ అని వివరించారు. ఉద్యానశాఖలో సబ్సిడీ ద్వారా అందుబాటులో ఉన్న బిందు సేద్యం, స్ప్రింక్లర్స్ గురించి వివరించారు. గ్రామ వ్యవసాయ సహాయ కులు రఘు, సాహిత్య పాల్గొన్నారు.

పౌల్ట్రీ ఫారం వద్ద బ్లీచింగ్ పనులు

ప్రజాశక్తి - గంపలగూడెం : అనుములంక పౌల్ట్రీ ఫామ్‌లో కోళ్ళు మృతి చెందిన నేపథ్యంలో గ్రామం మొత్తం బ్లీచింగ్ చెల్లిస్తున్నట్లు పశువైద్య అధికారులు తెలిపారు. ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి సూచనలు చేసినట్లు వివరించారు. గ్రామంతో పాటు పౌల్ట్రీ ఫామ్ వద్ద ఈ చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు వివరించారు. తెలంగాణ నుండి ఆంధ్రాకు, ఆంధ్రా నుండి తెలంగాణకు కోళ్లను (ట్రాన్స్‌పోర్టు) తరలించవద్దని, చెక్ పోస్టుల వద్ద నిఘా పెట్టినట్లు చెప్పారు. తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను మంగళవారం తనిఖీ చేసినట్లు డాక్టర్ సాయి కృష్ణా, అభిలాష తెలిపారు.



ప్రక్షాళన దిశగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం

ప్రిన్సిపాల్, ఎఎన్ఎంపై సస్పెన్షన్ వేటు



ప్రజాశక్తి - ఎ.కొండూరు : నిత్యం ఏదో ఒక వివాదంతో విద్యాశాఖ ఉన్నతాధికారులకు తలనొప్పిగా మారిన, ఎ.కొండూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్, విద్యాశాఖ ఉన్నతాధికారులు, ప్రక్షాళన దిశగా చర్యలు తీసుకున్నారు. విద్యాలయంలో ఇటీవల ప్రిన్సిపాల్, బోధనా సిబ్బంది జిల్లా కలెక్టర్‌కు, విద్యాశాఖ ఉన్నతాధికారులకు రాతపూర్వక ఫిర్యాదులు చేశారు. దీంతో తిరువూరు ఆర్డీవో కె.మాధురి ఇటీవల ఎ.కొండూరులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పూర్తిస్థాయిలో విచారణ జరిపారు. ఈ నేపథ్యంలో విద్యాలయం బాలికలు ఆర్డీవోకు తమకు మెనూ ప్రకారం భోజనం వడ్డించడం లేదని ఫిర్యాదు చేయడం, నాడు నేడు నిధులు దుర్వినియోగం చేసినట్లు ఆర్డీవో విచారణలో ఆరోపణలు రావడంతో ఆర్డీవో జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన నివేదికను పురస్కరించుకొని కలెక్టర్ ప్రిన్సిపాల్, ఎఎన్ఎంపై సస్పెన్షన్ వేటు వేసినట్లు మండల విద్యాశాఖ అధికారుల ద్వారా తెలిసింది. ఈ విద్యాలయం శంకుస్థాపన చేసిన నాటి నుండి ఇక్కడ అనేక వివాదాలు చోటుచేసుకుని, అనేకమార్లు, రాష్ట్ర జిల్లా స్థాయి అధికారులు బాలికల విద్యాలయాన్ని తనిఖీలు నిర్వహించిన సంఘటనలు కూడా ఉన్నాయి. అధికారులు విద్యాలయాన్ని తనిఖీ నిర్వహించిన సమయాల్లో తమ తీరు మార్చుకోవాలని, బాలికలకు నాణ్యమైన భోజనం, నాణ్యమైన విద్య, వైద్య సౌకర్యాలు అందించాలని పలుమార్లు హెచ్చరికలు చేసినప్పటికీ విద్యాలయంలో వివాదాలు సర్దుమణక పోగా వివాదాలు నానాటికీ ఉధృతం కావడంతో జిల్లా అధికారులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని విద్యాలయంలో పూర్తిస్థాయిలో విచారణ జరిపి సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలుస్తోంది. ఇంటర్, పదో తరగతి విద్యార్థులకు కొద్దిరోజుల్లోనే పబ్లిక్ పరీక్షలు ఉండటంతో పాఠశాలలో నెలకొన్న ఈ వివాదాల వల్ల తమ పిల్లల భవిష్యత్తు ఏమవుతుందోనని బాలికల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా విద్యాలయంలో బోధనా సిబ్బంది, బాలికల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారికి క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించి పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేయాలని విద్యాశాఖ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎ.కొండూరు అడ్డరోడ్డు సమీపాన ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్‌కు ఎ.కొండూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఇన్చార్జ్ ప్రిన్సిపాల్‌గా జిల్లా కలెక్టర్ బాధ్యతలు అప్పగించినట్లు మండల విద్యాశాఖాధికారుల ద్వారా తెలిసింది.

సంగమేశ్వర స్వామి తిరునాళ్లపై సమీక్ష


నందిగామలో కూడలి తిరునాళ్లపై సమీక్ష చేస్తున్న తహశీల్దారు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ దక్షిణ కాశీగా పేరుగాంచిన నందిగామ మండలం దాములూరు కూడలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా నాలుగు రోజులు పాటు జరిగే తిరణాల మహోత్సవాలు విజయవంతం చేయాలని నందిగామ తహశీల్దార్ నూతక్కి సురేష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం కూడలి సంగమేశ్వర స్వామి దేవాలయంలో తిరణాలపై పలు శాఖల అధికారులు పలు గ్రామాల ప్రజా ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు గ్రామాల నాయకులు సమన్వయంతో సంగమేశ్వర స్వామి తిరణాల్లో మహోత్సవాలు విజయవంతంగా కొనసాగేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏర్పాట్లపై మాట్లాడారు. తిరణాలకు తెలుగు ఉభయ రాష్ట్రాలలోని పలు ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో వచ్చే యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండగా భోజనాలు, మంచినీటి, వైరా సంగమం వద్ద ఘాట్లు జల్లు తొట్టి స్నానాలు, దుస్తులు మార్చుకునేందుకు వసతులతో పాటు వైరా ఏటి పరిసరాలు రెడ్ లైట్లు ఏర్పాటు.. ఆలయ పరిసరాల్లో దుమ్ము లేవకుండా నీటితో తడపటం, పలు అంశాలపై ఆయా శాఖల అధికారులతో మాట్లాడారు. తిరణాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వాహనాల పార్కింగ్, స్వామివారి క్యూలైన్ల వద్ద బందోబస్తు పలాంశాలపై సిఐ వైవి లచ్చు నాయుడు పలు సూచనలు చేశారు. తిరణాలలో మద్యం, మాంసం అమ్మకుండా ఆయా శాఖ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచి గాదెల వెంకట రామారావు అధికారులను కోరారు. వచ్చిన యాత్రికులకు ప్రత్యేక అన్నదానం మజ్జిగ మంచినీరు కౌంటర్లు ఏర్పాటు చేస్తూ పలు స్వచ్ఛంద సంస్థలు సేవలందిస్తున్నాయని ఆలయ ఇఒ నారాయణ నరసింహమూర్తి తెలిపారు. గ్రామ సర్పంచ్ గాదెల వెంకట రామారావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కోడ్ అమల్లో ఉన్నదని ప్రతి ఒక్కరూ సమన్వయంతో యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు అసౌకర్యం కలగకుండా తిరణాలు విజయవంతం చేసేందుకు సహాయ సహకారాలు అందించాలని తహశీల్దార్ సురేష్ బాబు, ఎస్‌హెచ్ఒ లచ్చునాయుడు తెలిపారు. ఈ సమావేశంలో తొర్రగుడపాడు సర్పంచ్ చెరుకూరు హైమారావ్, ఉత్సవ కమిటీ సభ్యుడు గింజుపల్లి శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి జీవనజ్యోతి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు పలు శాఖల అధికారులు పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.


అంగన్వాడీలకు శిక్షణ ఇస్తున్న ఎంఈఓ 2 కేశవరావు

అంగన్వాడీలకు శిక్షణా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఎ.కొండూరు మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు 120 రోజులు జరిగే జ్ఞాన జ్యోతి మొదటి విడత మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం కంభంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఇఒ 2 కేశవరావు పర్యవేక్షణలో ప్రారంభించారు. మండలంలోని 51 మంది అంగన్వాడీ కార్యకర్తలు శిక్షణ కార్యక్రమానికి హాజరైనారు. ఈ శిక్షణ తరగతులలో పూర్వ ప్రాథమిక దశలో బాలల అవసరాలకు అనుగుణంగా వారి వివిధ బోధనా పద్ధతులపై దశలవారీగా శిక్షణ ఇస్తారని ఎంఇఒ కేశవరావు తెలిపారు. వీరికి రిసోర్స్ పర్సన్‌లుగా అంగన్వాడీ సూపర్వైజర్లు శివ కుమారి,విజయ కుమారి, ఎస్ జి టి లు, భీమాల సురేష్ బాబు ,పి.లీల వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి నాగపండు పాల్గొని సహకరించారు.

సూర్య ఘర్ యోజన పథకంపై ర్యాలీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పి.ఎం.సూర్యఘర్ యోజన పథకం అవగాహన ర్యాలీ కార్యక్రమం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.నితిన్ ఆధ్వర్యంలో మండలంలోని షేర్ మొహమ్మద్ పేట గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేర్ మొహమ్మద్ పేట గ్రామ పంచాయతీ ప్రజలకు పి.ఎం.సూర్య ఘర్ యోజన పథకంలో గల రూఫ్‌టాప్‌ల ఏర్పాటు, వాటి ఉత్పత్తి గురించి సబ్సిడీ నగదు గురించి వివరించారు. గ్రామంలో ఉన్న సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కె.లోకేష్ కుమార్, జగ్గయ్యపేట యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఎం.శివాజీతో మాట్లాడి పి.ఎం.సూర్య ఘర్ యోజన పథకం లబ్దిదారులకు సహకరించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోరారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఎఇ కె.రమేష్ బాబు, వెలుగు ఎపిఎం ఎన్.వేంకటేశ్వర రావు, ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి ఎస్ కె నాగులు, వెలుగు వి. ఓ. ఏ. లు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నరసింహారావుకు నివాళి

ప్రజాశక్తి - నందిగామ : ఎస్టియు రాష్ట్ర మాజీ అధ్యక్షులు విశ్రాంత ఉపాధ్యాయులు నీరుకొండ నరసింహారావు మృతి ఎస్టియు అభివృద్ధికి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అక్కినేని వనజ, సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. సోమవారం అకాల మరణం చెందిన ఎస్టియు రాష్ట్ర మాజీ అధ్యక్షులు విశ్రాంత ఉపాధ్యాయులు నీరుకొండ నరసింహారావు మతదేహాన్ని వారు సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరసింహారావు మృతి తీరని లోటన్నారు. ఎస్టియు అభివృద్ధిలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చుండూరు సుబ్బారావు, కాకతీయ విద్యా సంస్థల అధినేత కాపు రవీంద్ర, నియోజకవర్గ సహాయ కార్యదర్శి కట్టా చామంతి మండల కార్యదర్శి మన్నే హనుమంతరావు ఎస్టియు నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా వీరమ్మ శిడిబండి వేడుక

ప్రజాశక్తి-ఉయ్యూరు: వీరమ్మ తిరునాళ్లలో అత్యంత ప్రాముఖ్యత సంతరించుకున్న శిడిబండి వేడుక మంగళ వారం నయనానందకరంగా జరిగింది. తిరునాళ్ల 11వ రోజున



జరిగి శిడిబండి వే డుక తిలకించేందుకు పలు ప్రాంతాలనుంచి లక్షకు పైగా యాత్రికులు తరలివచ్చారు. అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం దళిత కుటుంబానికి చెందిన వివాహానికి సిద్ధంగా ఉన్న యువకుడు శిడిబండి వేడకలో పాల్గొంటారు. ఎస్సీకాలనీకి చెందిన ఉయ్యూరు మౌర్య కిరణ్ (పెళ్లికొడుకు) నివాసం వద్ద అమ్మవారికి పూజలు చేసి చీర, సారెతో డప్పువాలు ద్యాల నడుమ వేడకగా తరలివచ్చి అమ్మవారిని దర్శించి అనంతరం శిడిబండి ఉట్టి లో కూర్చుని ఆలయ ప్రదక్షిణ చేశాడు. శిడిబండి వేడుక తిలకించేందుకు వచ్చిన భక్తు బిలతో పట్టణ రహదారులు జనసంద్రంలా కన్పించాయి. సాయంత్రం అన్న క్యాంటీన్ నుంచి బయలు దేరిన శిడిబండి పటిష్ట బందోబస్తుతో డప్పువాయిద్యాలు, మేళతాళా లతో వేలా దిగా భక్తులు వెంటరాగా బయలుదేరారు. అమ్మవారి శిడిబండికి దారిపొడ వునా బిందె లతో నీళ్ల వారబోసి, మహిళలు హారతులిచ్చారు. శివాలయం రోడ్డు నుంచి ప్రధాన సెంటర్ మీదుగా ఊయల స్థంబాల వద్ద ప్రదక్షిణ అనంతరం ఆలయం వద్ద కు చేరుకున్న శిడిబండి ఉట్టిలో పెళ్లికొడుకును కూర్చుండబెట్టి ఆలయ ప్రదక్షిణ చేశారు. శిడిబండి వేడుక సందర్భంగా గన్నవరం డీఎస్పీ సీహెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉయ్యూరు సీఐ రామారావు, కంకిపాడు, పలువురు సీఐ లు, ఎస్సైలు 300 వరకు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

అక్కినేని కళాక్షేత్రంలో అన్నదానం

ప్రజాశక్తి-నందివాడ : సినీనటులు అక్కినేని నాగేశ్వరరావు పెళ్లి రోజు సందర్భంగా ఆయన స్వగ్రామమైన వెంకట రాఘవపురం అక్కినేని కళా కేంద్రంలో మెరుగుమాల లక్ష్మణరావు, రామకృష్ణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అక్కినేని అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రీసర్వే పరిశీలన

ప్రజాశక్తి - తుళ్లూరు :

రీసర్వే పైలెట్ ప్రాజెక్ట్ క్రింద మండలంలోని వడ్డమాను గ్రామంలో జరుగుతున్న రీసర్వే ప్రక్రియను జిల్లా సంయుక్త కలెక్టర్ ఎ భార్గవ్‌తేజ మంగళవారం పరిశీలించారు. అనంతరం రీసర్వే బ్లాక్ బౌండరీ సరిహద్దును పరిశీలించి గ్రౌండ్ ట్రుతింగ్ కార్యక్రమంకు హాజరైన రైతులతో మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఓఆర్ఐ షీట్లను పరిశీలించారు. గ్రామ సర్వేయర్లకు,గ్రామ రెవెన్యూ అధికారులకు రీసర్వే మీద తగు సూచనలు చేశారు. సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యే ట్లుగా ప్రణాళిక బద్ధంగా పని చేయాలని ఆదే శించారు. కార్యక్రమంలో తహశీల్దారు సుజాత, సర్వే సహాయ సంచాలకులు (ఏడి) పాల్గొన్నారు.

సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి-తాడేపల్లి

తమకు న్యాయంగా రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న పోరాటాన్ని ప్రభుత్వం దష్టిలో ఉంచుకొని పరిష్కరించాలని యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, కే ఆదినారాయణ కోరారు. తమ బకాయిల కోసం కార్మికులు చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 77వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో వై రమాదేవి, ఎస్ కే ఇమాంబి, ఎం శివకుమారి, టీ దుర్గ భవాని, ఈ సారమ్మ కూర్చున్నారు.

లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం

ప్రజాశక్తి మంగళగిరి

కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుండి పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం మంగళ గిరిలోని పాత మంగళగిరిలో పట్టభద్రులను కలిసి ఓట్లను అడుగుతున్నారు. అన్ని వర్గాల ప్రజల సమస్యలను శాసన మండలిలో ప్రస్తావించే లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వై.కమలాకర్, ఎం.చలపతిరావు, ఎస్ కోటేశ్వరరావు, గోలి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

కృష్ణ గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ నుండి పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ మంగళ వారం మంగళగిరి పట్టణంలోని బ్యాంకు కార్యాలయంలో ప్రజా సంఘాల నాయకులు ఓటర్లను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం శాసనమండలిలో మాట్లాడే వారికి ఓటు వేయాలనికోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జెవి రాఘవులు, వివి జవహర్లాల్, ఎస్ ఎస్ చంగయ్య, కే బుజ్జి బాబు, కే రాజమోహన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

ఉద్యోగులు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికు లు సమస్యలపై నీటి నిజాయితీగా పనిచేసిన పిడిఎఫ్ అభ్యర్థి కేసు లక్ష్మణరావును మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు కోరారు. మంగళవారం కేస్ విజయాన్ని కాంక్షిస్తూ సిమెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగుల కుటుంబంలో ప్రచారం నిర్వహించారు. అయ్యా ప్రాంతం లో లక్ష్మణ్ రావు అభ్యర్థిత్వం పట్ల సానుకూల స్పందన వ్యక్తం అయింది. కార్యక్రమంలో వేముల దుర్గారావు, కె. స్టీవెన్ పాల్గొన్నారు.

తాడేపల్లి మహానాడులో

తాడేపల్లి మహానాడులో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పిడిఎఫ్ అభ్యర్థి కే ఎస్ లక్ష్మణ్ రావు విజయాన్ని కాంక్షిస్తూ ప్రజా సంఘాల నాయకులు మంగళవారం ప్రచారం నిర్వ హించారు. సానుకూల స్పందన వ్యక్తమైనట్లు తెలిపారు. కార్యక్రమంలో కొట్టే కరుణాకర్ రావు, ఆకురాతి జగన్, లింగిశెట్టి సత్యం, బొబ్బిలి రామారావు కె ప్రభాకర్ రావు, పాల్గొన్నారు. **తాడేపల్లి రూరల్:**

అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం





ప్రజల పక్షాన నిలబడి పోరాడి పని చేసే కె ఎస్ లక్ష్మణరావు గెలిపించాలని, సిఐటియు తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళ వారం ఎం.టి.ఎం.సి పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో ప్రజా సంఘాల నాయకులతో కలిసి, కె ఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ, కరపత్రాలు పంపిణీ చేస్తూ, ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లు, అంగన్వాడి, అవుట్సోర్సింగ్, మున్సిపల్ కార్మికుల సమస్యలపైనే కాకుండా రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన శాసనమండలిలో ప్రజా గొంతుకై పోరాడారని ఆయన అన్నారు. నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన కె ఎస్ లక్ష్మణరావును గెలిపించుకోవడం మనందరి బాధ్యత అని ఆయన తెలిపారు. కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కష్ణ మాట్లాడుతూ ఫిబ్రవరి 27వ తేదీన జరుగు కష్ణ గుంటూరు ఉమ్మడి జిల్లాల పిడిఎఫ్ ఎమ్మెల్సీ లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిం చాలని కృష్ణ కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు నాగపోగు విజయరాజు, సిఐటియు నాయకులు ఎస్కే గన్, ఆరుమళ్ళ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ విజేత తెనాలి ఎన్ఆర్‌కె

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అంతర్ కళాశాలల పురుషుల హ్యాండ్ వాల్ పోటీల్లో విజేతగా తెనాలిలోని ఎన్ఆర్‌కె అండ్ కెఎస్ఆర్ గుప్తా కళాశాల విజేతగా నిలిచింది. రెండవ స్థానాన్ని వర్సిటీ వ్యాయామ విద్య కళాశాల దక్కించుకోవగా మూడవ స్థానంలో రేపల్లెలోని ఎబిఆర్ ప్రభుత్వ కళాశాల నిలిచింది. పోటీలు మంగళవారం ముగియగా ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవానికి ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ జి..సింహాచలం హాజరై మాట్లాడారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించి వర్సిటీ ప్రతిష్టను పెంచాలన్నారు. రానున్న రోజుల్లో అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఆతిథ్యం ఇచ్చే యూనివర్సిటీగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం వ్యాయామ విద్య డైరెక్టర్ పిపిఎస్.పాల్‌కుమార్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.ప్రమీలరాణి మాట్లాడారు. ఈ సందర్భంగా 16 మందితో కూడిన



వర్సిటీ జట్టును సెలక్షన్ కమిటీ సభ్యులు డాక్టర్ ఎంబి.బుజ్జిబాబు, డాక్టర్ వేళంగినిరెడ్డి ప్రకటించారు. ఎంపికైన జట్టు ఈనెల 28వ తేదీ నుంచి మార్చి 4వ తేదీ వరకు పెరియార్ విశ్వవిద్యాలయంలో జరిగే సౌత్‌జోన్ విశ్వవిద్యాలయాల పురుషుల హ్యాండ్‌బాల్ పోటీలలో పాల్గొంటుందని పోటీల నిర్వాహక కార్యదర్శి బి.అప్పలరాజు తెలిపారు.



ప్రజా సమస్యలపై మాట్లాడే వారిని ఎన్నుకోండి

వర్సిటీలో కెఎస్ లక్ష్మణరావు ప్రచారం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. ఈ మేరకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఆయన మంగళవారం ప్రచారం చేశారు. ఉద్యోగులను, అధ్యాపకులను, సిబ్బందిని కలిసి ఓట్లు అభ్యర్థించారు. పరీక్ష భవన్, గ్రంథాలయం దూరవిద్యా కేంద్రం, రవీంద్రనాథ్ ఠాగూర్ భవన్ తదితర కార్యాలయాల్లో ప్రచారం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం శాసనమండలి వేదికగా మాట్లాడేందుకు మరోసారి అవకాశం కల్పించాలన్నారు. గతంలో ఉద్యోగులు.. అధ్యాపకుల సమస్యలపై శాసన మండలిలో చర్చించిన విషయాలను గుర్తుచేసి మరోసారి ఈ అవకాశం కల్పించాలని కోరారు. వందలో ఒకరిగా ఉండే వారిని కాకుండా ప్రజా సమస్యలపై పోరాడేవారిని ఎన్నుకోవడం అవసరమని చెప్పారు.

దూరవిద్య ఎంఎ తెలుగు ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని దూరవిద్య కేంద్రం అక్టోబర్, నవంబర్‌లో నిర్వహించిన ఎంఎ తెలుగు కోర్సు 1, 2 ,3 ,4 సెమిస్టర్ పరీక్షల రెగ్యులర్/సప్లమెంటరీ ఫలితాలను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా దూరవిద్య కేంద్రం అసిస్టెంట్ రిజిస్ట్రార్ డి.కోదండపాణి మాట్లాడుతూ రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకునే ఈనెల 28వ తేదీలోగా ఒక్కో పేపర్‌కు రూ.960 చెల్లించి మార్చి 3వ తేదీలోగా పరీక్షల కో-ఆర్డినేటర్ కార్యాలయానికి దరఖాస్తు అందేలా పంపాలన్నారు. ఫలితాలను దూరవిద్య కేంద్రం వెబ్‌సైట్‌లో ఉంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు, పరీక్షల కో-ఆర్డినేటర్ డి.రామచంద్రన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కృష్ణవేణి పాల్గొన్నారు.

సిపిఎం నాయకులు పోతురాజు మృతి

ప్రజాశక్తి దుగ్గిరాల

సిపిఎం సీనియర్ నాయ కుడు చొక్కాకుల పోతురాజు (78) మంగళవారం ఉదయం మరణించారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడు తున్నారు. విజయవాడలో చికిత్స పొందుతున్నారు. పం చాయతీరాజ్ కృష్ణా జిల్లాలో పని చేసి పదవీవిరమణ అనంతరం ఆయన స్వగ్రామం దుగ్గిరాల లో స్థిరపడ్డారు. ఉద్యోగ విధులు నిర్వహిస్తూ యూనియన్ చురుకుగా పని చేసేవారు పదవీ విరమణ అనంతరం పార్టీ కార్యకర్తగా చురుకుగా పాల్గొనేవారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమారుడు చొక్కాకుల శ్రీనివాసరావు పార్టీ సభ్యుడు. పోతు రాజు భౌతికకాయానికి బుధవారం దుగ్గిరాలలో అంతక్రియలు నిర్వహించనున్నట్లు కుటుం బ సభ్యులు తెలిపారు. జిల్లా నాయకులు వై.నేతాజీ ఈమని అప్పారావు ఎన్ భావనారా యణ మండల నాయకులు జెట్టి బాలరాజు ఎన్.యోగేశ్వరావు బి.అమ్మిరెడ్డి శ్రీనివాస రావు ఎం. నాగమల్లేశ్వరరావు ఎం.నరసింహారావు వై.స్టాలిన్, బ్రహ్మేశ్వరరావు ఆర్టిస్టు నూకరాజు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.





పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

23న చిన్నారులకు ఆర్ట్ కాంటెస్ట్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న సజనాత్మక శక్తిని పెంపొందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఆర్ట్ కాంటెస్ట్ నిర్వహిస్తున్నట్లు స్ఫూర్తి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ కెకెఆర్ హ్యాపీ వ్యాలీ స్కూల్ ఆధ్వర్యంలో స్ఫూర్తి క్రియేటివ్ ఆర్ట్ స్కూల్, 64 కళలు.కామ్ నిర్వహణలో 4 నుంచి 10 తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈనెల 23వ తేదీ, ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 12:30 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కాంటెస్ట్‌కి సంబంధించిన పోస్టర్‌ని నిర్వాహకులు కెఆర్, స్ఫూర్తి శ్రీనివాస్, కళాసాగర్ ఆవిష్కరించారు. జూనియర్స్ (4,5,6,7 తరగతులు) **అంశం:** మన సంస్కృతి మన పండుగలు, సీనియర్స్ (8,9,10 తరగతులు) **అంశం :** సేవ్ నేచర్ ఫర్ ఫ్యూచర్ అని తెలిపారు. ఆగిరిపల్లి, తాడేపల్లి కేకేఆర్ హ్యాపీ వ్యాలీ స్కూల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. (ప్రతి గ్రూప్‌లో ప్రథమ బహుమతి రూ.10వేలు, ద్వితీయ బహుమతి రూ.7,500, తృతీయ బహుమతి రూ.5వేలు, ప్రోత్సాహక బహుమతులు రూ.2,500, రిజిస్ట్రేషన్ ఫీజు రూ.200 అని 9032452764 నెంబరుకు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా గానీ చేయొచ్చని తెలిపారు. మధ్యాహ్నం : 12:45 నుంచి 1:45 వరకు లంచ్ బ్రేక్ (పార్టిసిపెంట్‌తో పాటు వారితో వచ్చే ఒకరికి భోజనం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం: 2:30 నుంచి బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకునేందుకు ఫిబ్రవరి 22వ తేదీ ఆఖరు అని తెలిపారు. వివరాలకు వాట్సాప్ నెంబరు 7981435393, ఈవెంట్ ఆర్గనైజర్స్ స్ఫూర్తి శ్రీనివాస్:- 99858 57599, కళాసాగర్:- 98852 89995 లను సంప్రదించొచ్చన్నారు.

ఎంఎస్‌ఎమ్ ఇ- రుణాలపై అవగాహన

ప్రజాశక్తి -వన్‌టౌన్: కూటమి కోసం అహర్నిశలు పని చేస్తున్న కార్యకర్తలు ఎంఎస్‌ఎంఇ లోన్స్ ద్వారా ఎంటర్ ప్రెన్యూర్స్‌గా మారి ఆర్థికంగా బలోపేతం కావటమే లక్ష్యం అని ఎంఎస్‌ఎం ఈ లోన్స్ ప్రొగ్రామ్ కో-ఆర్డినేటర్ సంకే విశ్వనాథం అన్నారు. పశ్చిమనియోజకవర్గంలోని 53వ డివిజన్ పంజా సెంటర్ దగ్గర గణపతి రోడ్‌లో గల ఖిద్మత్ ఘర్ కార్యాలయంలో మంగళవారం ఎంపి శివనాథ్ ఆదేశాలపై ఎంఎస్ఎస్ ఈ లోన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విశ్వనాథం మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో ఇలాంటి విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎమ్.ఎస్.ఎమ్.ఈ లోన్స్‌కి ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో వివరించి చెప్పటంతో పాటు, ప్రజలు పారిశ్రామికవేత్తలుగా మారటానికి బ్యాంక్‌ల లోన్స్ విషయంలో పూర్తి సహాయ సహకారాలు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రావూరి సత్యనారాయణ, డివిజన్ కార్యదర్శి మధు, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫతావుల్లాహ్, టిడిపి రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు ఆషా, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పాల మాధవ, మాజీ కార్పొరేటర్ కాకు మల్లిఖార్జున యాదవ్, టిడిపి నాయకులు ఇమ్రాన్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బౌద్ధ కొండ వద్ద మట్టి అక్రమ తవ్వకాలు



ప్రజాశక్తి- నందిగామ :

నందిగామ మండలం రామిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం బౌద్ధ కొండ వద్ద అక్రమంగా మట్టి తవ్వకాలు సాగిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేయాలని పర్యావరణ వేత్తల డిమాండ్ చేస్తున్నారు. మండలం రామిరెడ్డిపల్లి గ్రామం పరిధిలో గల గట్టు మూల వద్ద కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న బౌద్ధ కొండ పక్కన ఎన్‌టిఆర్ కాలనీ పక్కన గుమ్మడిదుర్రు గ్రామం వెళ్ళే రోడ్డులో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండానే అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నా యన్నారు. జె.సి.బి.సహాయంతో పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం ఉదయం నుండి పట్ట పగలు రామిరెడ్డిపల్లి గ్రామానికి మట్టి రవాణ చేస్తున్నారు. అధికారులు కళ్ళు గప్పి ఈ అక్రమ మట్టి రవాణా చేస్తున్నారన్నారు. అధికారులు పట్టించుకోక పోవడం వల్లనే బౌద్ధ కొండ వద్ద అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని పర్యావరణ వేత్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే అక్రమ మట్టి తవ్వకాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకొని సంబంధించిన ప్రాంతంలో అక్రమ తవ్వకాలు నిర్వహించ కూడదని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని పర్యావరణవేత్తలు సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

మండలంలోని ముక్తేశ్వరపురం గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా జరగబోయే శ్రీ భవాని ముక్తేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమ ఏర్పాట్లపై మంగళవారం నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి కె.బాలకృష్ణ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 23 నుండి మార్చ్ 3, 2025 వరకు కల్యాణ మహోత్సవాలు జరుగునున్నాయి. ఈ నెల 26 న శ్రీ స్వామి కళ్యాణానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సంబంధిత అధికారులకు ఆదేశించారు. దేవస్థానానికి వచ్చే యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంచినీళ్ల సదుపాయం పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తిరునాళ్లకు వచ్చే యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని సీమ పందుల పెంపకం కేంద్రం సమీపంలో వాహనాల పార్కింగ్ చేయాలని పోలీసులు గట్టి బందోబస్తు తిరునాళ్లను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కానూరి సురేష్, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ, మున్సిపల్, ఫైర్, ఎండోమెంట్, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, ఎక్సజ్, మెడికల్, ఫిషరీస్ మొదలగు డిపార్ట్మెంట్స్ వారు పాల్గొన్నారు. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కానూరి సురేష్ తెలియజేశారు.

కెఎస్ లక్ష్మణరావును గెలిపించుకోవాలి

ప్రజాశక్తి - విస్సన్నపేట : ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీడీయఫ్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావుకు మద్దతుగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి గుంటూరు కృష్ణా జిల్లాలలో ప్రస్తుతం జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ బలపరిచిన కెఎస్.లక్ష్మణరావును గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్స్ నిరుద్యోగులు రైతులు రైతాంగ కుటుంబాలకు చాలా అవసరం అని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్.బాబురావు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం విసన్నపేట మండల కేంద్రం స్థానిక సుందరయ్య భవనం సిపిఎం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి 8 నెలల కాలవ్యవధిలో ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలు పరచలేదని వాటి జాడే కనిపించకుండా ప్రభుత్వాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. జాబ్ క్యాలెండర్ కానీ ఉద్యోగస్తుల సమస్యలేగాని అంగన్వాడీ, ఆశా వర్కర్స్ యూనియన్ సమస్యలు, వారి డిమాండ్ల గురించి కూడా ఆలోచించలేదన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ, పట్టభద్రులు ప్రజాసంఘాలన్ని ఏకమై ప్రజల సమస్యలపై పోరాడాలంటే లక్ష్మణరావును గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ రాష్ట్రంలో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ముఖ్యంగా మిర్చి రైతులు తెగుళ్ల పడి పంటలు దెబ్బతిన్నాయని దీని కారణంగా తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల జ్ఞాన రత్నం రైతు సంఘం నాయకులు పులిబళ్ళ ఏడుకొండలు గద్దల రామకష్ణ మహిళా సంఘం నాయకు రాలు రంగరాణి ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** స్వేచ్ఛగా మేధావులకు ఓటు వేసి చట్టసభలకు ప్రజా సమస్యలపై నినదించే చైతన్యవంతుల్ని పంపించాలని పట్టభద్రుల ఓటర్లకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు విజ్ఞప్తి చేశారు. శాసనమండలి ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండపల్లిలో ప్రజాసంఘాలతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికల్లో ప్రతి పదవి మాకే దక్కాలి అనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉండటం ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయడమే అన్నారు. శాసనమండలిలోకి మేధావులు సామాన్యులు విద్యావంతులు రాకుండా, శతకోటీశ్వరులు మాత్రమే రావాలా అని ఆయన ప్రశ్నించారు. మీ

విస్తృతంగా ప్రచారం

ప్రాధాన్యత ఓటును వినియోగించుకుని లక్ష్మణరావును గెలిపించుకోవాలని కోరారు. కొండపల్లి పట్టణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉద్యోగుల్ని, గ్రాడ్యుయేట్స్‌ని, నిరుద్యోగుల్ని, ఉపాధ్యాయులను, సచివాలయం సిబ్బందిని కలిసి లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటేయాలని అభ్యర్థించారు. సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం.మహేష్, ఉపాధ్యక్షులు ఎ.విఠల్‌రావు, కొండలరావు, డివైఎఫ్ఐ నాయకులు ఎస్‌కె భాష, సిఐటియు నాయకులు ఎన్.బాబ్జి, బి.వెంకటేశ్వరరావు, ప్రముఖ కవి అనిల్ డ్యాని, జెవివి జిల్లా నాయకులు కామేశ్వరరావు, ఐద్వా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎల్.పార్వతి, కె.బేబి పిఎన్‌ఎం శ్రీనివాస్ డి.కాంతారావు పాల్గొన్నారు. **తిరువూరు :** పిడిఎఫ్ అభ్యర్థి ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలని తిరువూరు పట్టణంలో ప్రయివేటు ఆసుపత్రుల వైద్యులను, విద్యాసంస్థల ఉద్యోగస్తులను మంగళవారం అఖిలభారత న్యాయవాదుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.నాగేంద్ర ప్రసాద్ ఓట్లను అభ్యర్థించారు. కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కె.ఎస్.లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కె.పాపారావు, పసుపులేటి సీన య్య, పాకాల రామకృష్ణ, చెరుకు సత్యనారాయణ, బి.వెంకటేశ్వరరావు, ఆకుల రవి, మోహనకృష్ణ, జివి.రత్నం, ఎస్పీ భద్రం తదితరులు పాల్గొన్నారు. **కంచికచర్ల :** కంచికచర్ల మండలంలో పలు గ్రామాల్లో ఉద్యోగుల్ని, గ్రాడ్యుయేట్స్‌ని, నిరుద్యోగుల్ని, ఉపాధ్యాయులని కలిసి లక్ష్మణరావుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ మాట్లాడుతూ కెఎస్ లక్ష్మణరావు 18 సంవత్సరాల కాలంలో శాసనమండలిలో విద్యారంగానికి సంబంధించి సమస్యల పరిష్కారంలో విశేషమైన కృషి చేశారన్నారు. ప్రాంతంలో కంచికచర్ల స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ రోడ్డు సౌకర్యం కల్పించడానికి కషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ జహిదా, ప్రజాసంఘాల నాయకులు రాజు, ప్రసాద్, నాగయ్య, రామయ్య, తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** మండలంలోని జయంతిపురం, ధర్మవరపాడు తండా, చిల్లకల్లు గ్రామాలలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కెఎస్ లక్ష్మణరావు గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు కరపత్రాలు పంచుతూ మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కోటా రవికుమార్, షేక్ గౌస్ మియా, దంతాల వెంకటేశ్వర్లు, జె వెంకటరావు, దీప్లా నాయక్ పాల్గొన్నారు.



విస్సన్నపేటలో మాట్లాడుతున్న బాబూరావు



ఇబ్రహీంపట్నంలో ప్రజా సంఘాల నాయకుల ప్రచారం...



తిరువూరులో ప్రచారం...



కంచికచర్లలో ప్రచారం...



జగ్గయ్యపేటలో ప్రచారం...